LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,119 | పేజీలు -12 | బుధవారం - 25 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## అమెరికా డీల్‌తో దేశాన్ని అమ్మేశారు..



ప్రధానిపై రాహుల్ గాంధీ నిప్పులు

ఆ ఎప్‌స్టీన్ లింకులే సిగ్గుచేటన్న కాంగ్రెస్ ఎంపీ

ప్రధాని 'నగ్న రాజకీయాల' విమర్శను తిప్పికొట్టిన లోక్ సభ ప్రతిపక్ష నేత

శాంతియుత నిరసనలు ప్రజాస్వామ్యానికి పునాదులని వ్యాఖ్య

ఢిల్లీ: ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ చేసిన అర్ధనగ్న నిరసనలను ప్రధాని మోదీ 'నగ్న రాజకీయాలు' (నంగీ రాజ్‌నీతి) అని విమర్శించగా, దానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పదునైన సమాధానం ఇచ్చారు. మిగతా.. 2లో

# పాలనను వదిలేసి దోపిడీకే కాంగ్రెస్

ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు..?

రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్ ను పరామర్శించిన కేటీఆర్

గాంధీ కుటుంబానికి వేల కోట్లు పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై ఆరోపణ

ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించిన వైనం

రైతు బంధు, రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శ

ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ధ్వజం

సీఎం అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని నిలదీత



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా గాలికొదిలేసి, దోపిడీయే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తోందని, తెలంగాణ ప్రజల సొమ్మును ఢిల్లీలోని గాంధీ కుటుంబానికి తరలిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే మిగతా.. 2లో



## 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో దేశవ్యాప్త సైబర్ ముఠా అరెస్ట్

ఆపరేషన్ ఆక్టోపస్... డీటెయిల్స్ వెల్లడించిన సజ్జనార్

- 16 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు.. 104 మంది అరెస్ట్
- నిందితులకు సహకరించిన బంధన్ బ్యాంక్ అధికారి కూడా అరెస్ట్
- దేశవ్యాప్తంగా 1,055 కేసుల్లో 127 కోట్ల మోసాలు చేసినట్లు గుర్తింపు

## తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలి

### గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు



- కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ కల్యాణ్
- నెయ్యిలో పాలు లేవని, రసాయనాలతో తయారు చేశారని సిట్ నివేదిక తేల్చిందని వెల్లడి
- తమకు నచ్చిన సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు టెండర్ నిబంధనలు మార్చారని ఆరోపణ
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు అందరూ ఏకతాటిపై ఖండించాలని పిలుపు

అమరావతి: తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ మిగతా.. 2లో




## బొత్స వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని మండిపడ్డ మంత్రి నారా లోకేశ్

- సోము వీర్రాజుపై బొత్స వ్యాఖ్యలు
- తీవ్ర అభ్యంతరకరం
- మండలిలో మంత్రి నారా లోకేశ్
- శాసనమండలిలో సోము వీర్రాజుపై బొత్స సత్యనారాయణ వ్యక్తిగత వ్యాఖ్యలు

## ఆ రోజు ఎన్డీడీబీ నివేదిక ఆధారంగానే నేను కల్తీ నెయ్యిపై మాట్లాడాను

### కల్తీ అని తేలిన నివేదికను నాటి చైర్మన్ తొక్కిపెట్టారని సీఎం వెల్లడి

- రూ.234 కోట్లతో 59 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా జరిగింది
- గత ఐదేళ్లలో 2032 ఆలయాలపై దాడులు జరిగాయి
- నాటి టీటీడీ చైర్మన్ పీఏ రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారని ఆరోపణ




అమరావతి: తాను ఎన్డీయే సమావేశంలో టీటీడీ కల్తీ నెయ్యి గురించి మాట్లాడింది జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్డీడీబీ) ఇచ్చిన నివేదిక ఆధారంగానేనని ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభలో స్పష్టం చేశారు. మంగళవారం అసెంబ్లీలో 'కల్తీ నెయ్యి' వ్యవహారంపై జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో (టీటీడీ) జరిగిన అక్రమాలను, వ్యవస్థలను నిర్వీర్యం చేసిన తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, మిగతా.. 2లో

## "నేను ఇంకెన్నాళ్లు జీవించి ఉంటానో తెలీదు.." ట్రంప్ భావోద్వేగం



మార్-ఎ-లాగో ఘటనపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు

## కేరళ ఇకపై 'కేరళం'.. పేరు మార్పు ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం



కేరళ పేరును 'కేరళం'గా మార్చేందుకు కేంద్రం ఆమోదం

కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

## ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తాం

'మేం తట్టి లేపితేనే రివ్యూలా?'..



బీఆర్ఎస్ హయాంలో దేవాదుల పనులు 90 శాతం పూర్తయ్యాయి

- రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రేవంత్ ఫ్యూచర్ సిటీ కలలు కంటున్నారని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరోసారి తారాస్థాయికి చేరింది. ఈరోజు వరంగల్ పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల జాప్యంపై ఆయన నిప్పులు చెరిగారు. ' మిగతా.. 2లో

## కేంద్రం తేల్చాకే ఎన్నికలు నిర్వహించాలి

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు బ్రేక్

- తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా
- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నిర్ణయం కోసం ఎదురుచూపు
- కేబినెట్ భేటీలో నిర్ణయం




హైదరాబాద్: తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే సూచనలు కనిపించడం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నందున, దానిపై స్పష్టత వచ్చాకే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం మిగతా.. 2లో

## హైందవ ధర్మంపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు పూర్తి మద్దతు

హెరిటేజ్‌పై ఆరోపణలు...

అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు



- కల్తీ నెయ్యి వ్యవహారంలో హెరిటేజ్‌పై ఆరోపణలను తీవ్రంగా ఖండించిన సీఎం చంద్రబాబు
- అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాల వెల్లడి
- హెరిటేజ్ ప్రభుత్వానికి ఎలాంటి ఉత్పత్తులు సరఫరా చేయలేదని స్పష్టం
- భారతీ సిమెంట్స్‌పై ప్రస్తావన తెచ్చి గత ప్రభుత్వంపై ఎదురుదాడి

అమరావతి: అసెంబ్లీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై లఘు చర్చ జరిగింది. తమ కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్ ఫుడ్స్‌పై వస్తున్న ఆరోపణలను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. ఈ వ్యవహారంలో హెరిటేజ్‌ను అప్రతిష్ఠపాలు చేసేందుకు దురుద్దేశపూర్వకంగా మిగతా.. 2లో

## చెల్లికి ప్రమోషన్.. కూతురుకు వారసత్వం? కిమ్ కుటుంబంలో కీలక పరిణామాలు



ఉత్తర కొరియాలో కిమ్ సోదరికి కీలక పదోన్నతి

అధికారంపై పట్టు బిగిస్తున్న కిమ్ కుటుంబం

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

బుధవారం - 25 - ఫిబ్రవరి - 2026

### బొత్స వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని

## మండిపడ్డ మంత్రి నారా లోకేశ్

అమరావతి: శాసనమండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్ సోము వీర్రాజును ఉద్దేశించి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యలు వ్యక్తిగత దాడి కిందకే వస్తాయని, వాటిని తక్షణమే సభా రికార్డుల నుంచి తొలగించాలని ఛైర్మన్‌ను డిమాండ్ చేశారు. వాస్తవాలు వినే ఓపిక లేక వాకౌట్ చేయడం ప్రతిపక్ష నేత బొత్సకు ఫ్యాషన్ గానే కాకుండా, ప్యాషన్‌గానూ మారిందని ఆయన ఎద్దేవా చేశారు. మంగళవారం నాడు శాసనమండలిలో శాంతిభద్రతల అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చ వాడివేడిగా సాగింది. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. చిలకలూరిపేటలో జరిగిన ప్రధాని సభను సరిగా నిర్వహించలేకపోయారని, భద్రతా వైఫల్యం కారణంగానే అప్పటి ఎస్పీపై బదిలీ వేటు పడిందని గుర్తుచేశారు. సోము వీర్రాజు వ్యాఖ్యలపై వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్ర అభ్యంతరం తెలిపారు. సోము వీర్రాజు ఎవరో ఒకరిని మెప్పించడానికి, భజన చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కూటమి పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శిస్తూ, చర్చలో ప్రధాని ప్రస్తావన తీసుకురావడాన్ని నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు. దీనిపై హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. వైసీపీ సభ్యులు అబద్ధాలు చెప్పి వాకౌట్ చేస్తారని విమర్శించారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ బొత్స తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "బొత్స వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరం. మేం ఇక్కడికి సభ్యులను మెప్పించడానికి రాలేదు. ఆ రోజు ప్రధాని సభలో మేమంతా ఉన్నాం. ఎంత ఇబ్బంది పడ్డామో మాకు తెలుసు. కనీస భద్రత కల్పించలేదు, బ్యారికేడ్లు విరిగిపోయాయి. ప్రధాని మాట్లాడుతుండగా మైక్ కూడా కట్ అయింది. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం నోటీసు ఇచ్చి అధికారులను సస్పెండ్ చేసిన విషయం బొత్స తెలుసుకోవాలి" అని లోకేశ్ అన్నారు. "శాంతిభద్రతలపై చర్చ జరుగుతుంటే వాకౌట్ ఎందుకు? వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత మాపై, వినాల్సిన బాధ్యత వారిపై లేదా? మధ్యాహ్నం రెండు కాగానే వారికి ఆకలేస్తుంది, వాకౌట్ అని బయటకు వెళతారు. సోము వీర్రాజుపై బొత్స వ్యక్తిగత దాడికి దిగారు. ఇది ఏమాత్రం సరికాదు. ఆయన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలి" అని లోకేశ్ మండలి ఛైర్మన్‌ను కోరారు. దీంతో సభలో కొంతసేపు గందరగోళ వాతావరణం నెలకొంది.

## 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో దేశవ్యాప్త సైబర్ ముఠా అరెస్ట్

హైదరాబాద్ : హైదరాబాద్ పోలీసులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో, దేశంలోని 16 రాష్ట్రాల్లో విస్తరించిన అతిపెద్ద సైబర్ నేరాల ముఠా గుట్టురట్టు చేశారు. పెట్టుబడులు, ట్రేడింగ్, 'డిజిటల్ అరెస్ట్' వంటి మోసాలతో అమాయక ప్రజల నుంచి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్న ఈ నెట్‌వర్క్‌కు చెందిన 104 మందిని అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్ వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇటీవలి కాలంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయి. అమాయకులను నమ్మించి, భయపెట్టి, వారి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్న ఘటనలు ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలో డీసీపీ (సైబర్‌క్రైమ్) వి. అరవింద్ బాబు నేతృత్వంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు (జజ్జూరా) ఈ మోసాలపై లోతైన దర్యాప్తు చేపట్టారు. నేరగాళ్లు బాధితుల నుంచి దోచుకున్న సొమ్మును మళ్లించడానికి ఉపయోగిస్తున్న 151 బ్యాంకు ఖాతాలను గుర్తించారు. ఈ ఖాతాల ఆధారంగా దేశవ్యాప్తంగా విస్తరించిన ముఠా వివరాలను ఛేదించారు. ఈ భారీ నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకిలించేందుకు 32 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారుల నేతృత్వంలోని ఈ బృందాలు 10 రోజుల పాటు మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, ఒడిశా రాష్ట్రాల్లో ఏకకాలంలో మెరుపుదాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో మొత్తం 104 మందిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో 86 మంది 'మ్యూల్ అకౌంట్ హోల్డర్లు' ఉన్నారు. వీరు తమ బ్యాంకు ఖాతాలను కమిషన్ కోసం సైబర్ నేరగాళ్లకు అప్పగించారు. మరో 17 మంది ఈ ఖాతాలను సేకరించి ముఠా సూత్రధారులకు అందించే ఏజెంట్లుగా పనిచేస్తున్నారు. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఈ ముఠాతో కుమ్మక్కై నకిలీ ఖాతాలు తెరిచేందుకు సహకరించిన బంధన్ బ్యాంకుకు చెందిన ఓ రిలేషన్‌షిప్ మేనేజర్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన ఈ నిందితులకు దేశవ్యాప్తంగా నమోదైన 1,055 సైబర్ ఫ్రాడ్ కేసులతో సంబంధం ఉన్నట్లు తేలిందని, ఈ మోసాల మొత్తం విలువ సుమారు రూ.127 కోట్లు ఉంటుందని కమిషనర్ తెలిపారు. నిందితుల నుంచి రూ.36 లక్షల నగదు, 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్ కార్డులు, 234 డెబిట్/క్రెడిట్ కార్డులు, 26 ల్యాప్‌టాప్‌లు, 152 బ్యాంకు పాస్‌బుక్‌లు, 56 కంపెనీ స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (స్పెషల్ బ్రాంచ్) ఎస్.ఎం. విజయ్ కుమార్, డీసీపీ అరవింద్ బాబు పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ విజయవంతమైందని కమిషనర్ ప్రశంసించారు. సైబర్ నేరాల పట్ల 'జీరో టాలరెన్స్' విధానాన్ని అవలంబిస్తున్నామని, ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ముఠాలోని ప్రధాన సూత్రధారులను పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేశామని, సైబర్ నేరగాళ్లకు సహకరించే బ్యాంకు అధికారులు, మ్యూల్ ఖాతాదారులతో సహా ఎవరినీ వదిలిపెట్టేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

### చెల్లికి ప్రమోషన్.. కూతురుకు వారసత్వం?

## కిమ్ కుటుంబంలో కీలక పరిణామాలు

ఢిల్లీ: ఉత్తర కొరియాలో అప్రతిహత అధికారాన్ని చెలాయిస్తున్న కిమ్ కుటుంబం, దేశంపై తన పట్టును మరింత పటిష్ఠం చేసుకుంటోంది. అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ సోదరి కిమ్ యో జోంగ్‌కు కీలక పదోన్నతి లభించడమే ఇందుకు నిదర్శనం. దేశ భవిష్యత్ విధానాలను నిర్దేశించేందుకు జరుగుతున్న వర్కర్స్ పార్టీ కాంగ్రెస్ సమావేశాల వేదికగా ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ పరిణామం కిమ్ కుటుంబ పాలన మరింత బలపడుతోందన్న సంకేతాలను స్పష్టంగా పంపుతోంది. అధికారిక కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (కేసీఎన్ఏ) నివేదిక ప్రకారం ఇప్పటివరకు వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా సెంట్రల్ కమిటీలో వైస్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గా ఉన్న కిమ్ యో జోంగ్‌ను ఇప్పుడు ఓ డిపార్ట్‌మెంట్‌కు డైరెక్టర్‌గా నియమించారు. అయితే, ఆమెకు ఏ విభాగాన్ని కేటాయించారనే దానిపై స్పష్టత రాలేదు. ఐదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ పార్టీ కాంగ్రెస్ సమావేశాల్లో కిమ్ జోంగ్ ఉన్ పార్టీ జనరల్ సెక్రటరీగా తిరిగి ఎన్నికయ్యారు. మరోవైపు కిమ్ జోంగ్ ఉన్ తర్వాత ఆయన వారసురాలిగా టీనేజ్ కుమార్తె కిమ్ జు ఏను సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తోందని దక్షిణ కొరియా గూఢచార సంస్థ ఇటీవల అంచనా వేసింది. ఇది నిజమైతే 1940ల నుంచి కొనసాగుతున్న కిమ్ కుటుంబ పాలన భవిష్యత్తులోనూ కొనసాగనుంది. కిమ్ కుటుంబంలో ఇతర సభ్యుల జీవితాలు విషాదాంతమైన నేపథ్యంలో కిమ్ యో జోంగ్ ఉన్నత స్థానానికి చేరుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కిమ్ జోంగ్ ఉన్ తన సోదరుడు, రాజకీయ ప్రత్యర్థి అయిన కిమ్ జోంగ్ నామ్‌ను 2017లో హత్య చేయించారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుత పార్టీ కాంగ్రెస్ సమావేశాల్లో దేశ దీర్ఘకాలిక లక్ష్యాలపై చర్చిస్తున్నట్లు కేసీఎన్ఏ తెలిపింది. అయితే, అమెరికాతో విధానం, అణ్వస్త్ర ప్రణాళికలపై కిమ్ జోంగ్ ఉన్ ఇంకా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. దేశ అణు యుద్ధ నిరోధక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే ప్రణాళికలను ఈ సమావేశంలో స్పష్టం చేస్తానని ఆయన గత నెలలో ప్రకటించిన విషయం తెలిసిందే.

### కేరళ ఇకపై 'కేరళం'.. పేరు మార్పు

## ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం

కేరళం: కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ మేరకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో కేరళ ప్రజల చిరకాల డిమాండ్ నెరవేరనుంది. మలయాళ భాషలో కేరళ రాష్ట్రాన్ని 'కేరళం' అనే పిలుస్తారు. ఈ స్థానిక ఉచ్చారణకు అనుగుణంగా అధికారిక పేరును కూడా మార్చాలని కోరుతూ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని ప్రభుత్వం 2024 జూన్ 24న శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఈ ప్రతిపాదనకే ఇప్పుడు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. గతంలో 2023లోనూ ఇలాంటి తీర్మానం చేసిన విషయం తెలిసిందే. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తర్వాత ఈ ప్రక్రియ మరో దశకు చేరుతుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, రాష్ట్రపతి 'కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026'ను రాష్ట్ర శాసనసభ అభిప్రాయం కోసం పంపుతారు. అక్కడి నుంచి ఆమోదం లభించాక, ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన తర్వాత రాజ్యాంగ సవరణ ద్వారా పేరు మార్పు అధికారికంగా అమల్లోకి వస్తుంది. వచ్చే ఏప్రిల్-మే నెలల్లో కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ నిర్ణయం వెలువడటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో ఒరిస్సాను 'ఒడిశా'గా, పాండిచ్చేరిని 'పుదుచ్చేరి'గా మార్చిన తరహాలోనే ఇప్పుడు కేరళ పేరు కూడా మారుతోంది.

## "నేను ఇంకెన్నాళ్లు జీవించి ఉంటానో తెలీదు.." ట్రంప్ భావోద్వేగం

ఢిల్లీ: మార్-ఎ-లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. "నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ (జీవించి) ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారా?" అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని ఆయన గుర్తుచేశారు. "బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం" అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల ప్రాంతంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్స్ట్ మెసేజ్‌ల ద్వారా వెల్లడైంది.

## తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలి

అమరావతి: తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ నిందించలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆనాడు నియమితులైన టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఈ అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, దోషులను వెనకేసుకు రాకుండా, చట్ట ప్రకారం విచారణకు సహకరించాలని సూచించారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఎన్డీఏ సమావేశంలో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) నివేదికను ప్రస్తావించిన తర్వాతే తనకు పూర్తి వివరాలు తెలిశాయన్నారు.

పాల చుక్క లేకుండా రసాయనాలతో నెయ్యి

సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలోని అంశాలను పవన్ కల్యాణ్ సభలో వివరించారు. లడ్డూల కోసం వినియోగించిన 68 లక్షల కిలోల నెయ్యిలో పాల చుక్క కూడా లేదని, పామాయిల్, ప్రమాదకర రసాయనాలతో దాన్ని తయారు చేశారని సిట్ తేల్చి చెప్పిందన్నారు. ఈ కేసులో 36 మందిని నిందితులుగా చేర్చారని, ఇది శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రగా సిట్ అభివర్ణించిందని తెలిపారు. 2019-24 మధ్య కాలంలో విక్రయించిన 48 కోట్ల లడ్డూలలో సుమారు 20 కోట్ల లడ్డూలు ఈ నకిలీ నెయ్యితోనే తయారయ్యాయని టీటీడీ రికార్డులు చెబుతున్నాయని, తద్వారా 11 కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూలు కూడా ఈ కల్తీ నెయ్యితో చేసినవేనని ఆయన పేర్కొన్నారు.

టెండర్ నిబంధనల మార్పుతోనే కుట్ర

గత ప్రభుత్వ హయాంలో తమకు నచ్చిన సంస్థలకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకే ప్రణాళిక ప్రకారం టెండర్ నిబంధనలను నీరుగార్చారని పవన్ ఆరోపించారు. నెయ్యి సరఫరా చేసే సంస్థకు ఉండాల్సిన కనీస వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారని, రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలన్న నిబంధనను తొలగించారని, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి కుదించారని వివరించారు. ఈ మార్పుల తర్వాత కాంట్రాక్టు దక్కించుకున్న 'బోలే బాబా', 'వైష్ణవి డైరీస్' వంటి సంస్థలకు కనీస అర్హతలు కూడా లేవని సిట్ చార్జిషీట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై తాను స్పందించకపోవడం పట్ల పశ్చాత్తాపంతోనే దీక్ష చేశానని పవన్ గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందూ ధర్మంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. "ఇదే ఘటన ఏ ఇతర మతానికి జరిగినా దేశం, ప్రపంచం గగ్గోలు పెట్టేవి. హిందువులు కులాల పేరుతో విడిపోయి ఉండటం వల్లే మన ధర్మంపై దాడులు జరుగుతున్నప్పుడు తీవ్రత ఉండటం లేదు. ఇతర మతాల వారి ఐక్యతను చూసి మనం నేర్చుకోవాలి," అని అన్నారు. తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తున్న వారు తిరుమల వెళ్లి ఆ స్వామి కళ్లలోకి ఎలా చూడగలరని ప్రశ్నించారు. శ్రీకృష్ణదేవరాయలు తన ఆముక్త మాల్యదలో చెప్పిన పద్యాన్ని ఉటంకిస్తూ, దేవుడి సొమ్ముపై ఆశ ఉన్నవారికి ఆలయ అధికారం ఇవ్వరాదని, అలా ఇస్తే రాజ్యమే నాశనమవుతుందని ఆ పద్యం చెబుతోందని, గత ప్రభుత్వంలో సరిగ్గా అదే జరిగిందని పవన్ విమర్శించారు. ఈ పాపానికి పాల్పడిన దోషులు ఎవరైనా వారికి శిక్ష పడాల్సిందేనని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ ఏకకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఆ రోజు ఎన్డీడీబీ నివేదిక ఆధారంగానే

## నేను కల్తీ నెయ్యిపై మాట్లాడాను

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఎవరికి ఏ కష్టం వచ్చినా వేంకటేశ్వరస్వామిని మొక్కుకుంటాం. అలాంటిది 2019-24 మధ్య స్వామివారికి జరిగిన అపచారం పట్ల ఎంతో ఆవేదన చెందాం. దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని పోరాడితే మాపైనే కేసులు పెట్టి వేధించారు. అందులో నేనూ బాధితుడినే. రామతీర్థంలో రాముడి తల నరికితే అక్కడికి వెళ్లినందుకు నాపై కేసు పెట్టారు" అని గుర్తుచేశారు. తనపై 23 క్లెమోర్ మైన్స్ దాడి జరిగినప్పుడు శ్రీవారే తనను కాపాడారని, ఆయన సేవలో ఉంటేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని తాను బలంగా నమ్ముతానని ఉద్వేగంగా ప్రసంగించారు. గత ప్రభుత్వ పెద్దల అండతో ఒక సిండికేట్‌గా ఏర్పడి ఈ కల్తీ నెయ్యి కుట్రకు పాల్పడ్డారని చంద్రబాబు ఆరోపించారు. "టెండర్ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా మార్చి, నాణ్యతా ప్రమాణాలను తగ్గించారు. 2022 మే నెలలోనే భోలేబాబా సంస్థ నెయ్యి నాణ్యతపై ఫిర్యాదు అందింది. ఆగస్టులో సీఎఫ్టీఆర్ఐ ల్యాబ్ రిపోర్టులో 'బీటా సిటోస్టెరాల్'తో నెయ్యి కల్తీ జరిగిందని స్పష్టంగా తేలినా, నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆ నివేదికను తొక్కిపెట్టారు. ఒకవేళ ఆరోజే చర్యలు తీసుకుని ఉంటే ఇంత అపచారం జరిగేది కాదు" అని విమర్శించారు. ఈ కల్తీ నెయ్యితో సుమారు 20.01 కోట్ల లడ్డూలను తయారుచేసి భక్తులకు విక్రయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుంభకోణంలో భాగంగా నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న ఏకంగా రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారని, నకిలీ సర్టిఫికెట్లతో టెండర్లు దక్కించుకుని ఏఆర్ డైరీ నుంచి ఈ కల్తీ నెయ్యి సరఫరా చేశారని చంద్రబాబు ఆరోపించారు. "టీటీడీలోని సాంకేతిక నిపుణులకు ఖరీదైన ఫోన్లు ఎరవేసి కల్తీకి గేట్లు తెరిచారు. సిట్ దర్యాప్తులో లంచాల వివరాలతో కూడిన డైరీ, మోనో గ్లిసరైట్, ఎసిటిక్ యాసిడ్ లాంటి రసాయనాల డ్రమ్ములు బయటపడ్డాయి," అని వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ అంశంపై సిట్ వేయాలని భావిస్తే, వైసీపీ నేతలు సుప్రీంకోర్టుకు వెళ్లి దానిని అడ్డుకునే ప్రయత్నం చేశారని, కానీ కోర్టు సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించిందని గుర్తుచేశారు. గత ఐదేళ్ల పాలనలో కేవలం నెయ్యి కుంభకోణమే కాదని, హిందూమతంపై, దేవాలయాలపై ప్రణాళికాబద్ధంగా దాడి జరిగిందని చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "తిరుమలకు వెళ్లే ఆర్టీసీ బస్సు టికెట్లపై జెరుసలేం యాత్ర అంటూ అన్యమత ప్రచారం చేశారు. అసలు లేని పింక్ డైమండ్ చోరీ అయిందని నాపై దుష్ప్రచారం చేసి శ్రీవారి ప్రతిష్ఠను దిగజార్చారు. టీటీడీ బోర్డును 85 మంది సభ్యులతో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. పరకామణిలో చోరీ జరిగితే దాన్ని సెటిల్ చేసేందుకు ప్రయత్నించి, దేవుడి హుండీ వ్యవహారాన్ని చులకన చేశారు. తిరుమలలో డిక్లరేషన్‌పై సంతకం చేయకుండా దౌర్జన్యంగా వ్యవహరించారు" అని గత ఘటనలను ఏకరువు పెట్టారు. 2019-24 మధ్య రాష్ట్రవ్యాప్తంగా 2032 దేవాలయాలపై దాడులు జరిగాయని, రామతీర్థంలో రాముడి విగ్రహం శిరచ్ఛేదం, అంతర్వేది, బిట్రగుంట రథాల దగ్ధం, దుర్గగుడి వెండి సింహాల చోరీ వంటి ఘటనల్లో ఒక్కరిపైనా సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో దేవాలయాలపై దాడులకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, దోషులను కఠినంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే టీటీడీ ఈవోను నియమించి ప్రక్షాళన చర్యలు చేపట్టామని, ఎన్డీడీబీ నివేదిక ఆధారంగానే తాను కల్తీ జరిగిందని చెప్పానని స్పష్టం చేశారు.

## పాలనను వదిలేసి దోపిడీకే కాంగ్రెస్

మొదటి పేజి తరువాయి

ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా సమస్యలపై కాకుండా, రేవంత్ రెడ్డి గాంధీ కుటుంబానికి సమర్పించుకుంటున్న వేల కోట్ల రూపాయల గురించే చర్చ జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. రెండేళ్ల కాలంలోనే ఢిల్లీకి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వద్ద వెయ్యి కోట్లు సిద్ధంగా ఉన్నాయంటే, రాష్ట్ర ప్రజల సొమ్మును ఇంకెన్ని వేల కోట్లు మింగేశారో అర్థం చేసుకోవాలని అన్నారు. "ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా? లేక నీ అబ్బ సొమ్మా? ఎక్కడి నుంచి తెచ్చావు?" అని ముఖ్యమంత్రిని ఉద్దేశించి కేటీఆర్ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజల కష్టార్జితాన్ని దోచుకుని గాంధీ కుటుంబానికి కప్పం కడతారా అంటూ మండిపడ్డారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అగాధంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో డిసెంబర్‌లోనే రైతుల ఖాతాల్లో చేరే రైతుబంధు నిధులు, మార్చి నెల వచ్చినా ఇప్పటికీ అందించలేకపోయారని ఎద్దేవా చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి, రుణమాఫీ చేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేవని దుయ్యబట్టారు. కనీసం రైతులు పండించిన జొన్న, పత్తి పంటలను కూడా కొనుగోలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన చరిత్ర రేవంత్ రెడ్డిదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి ఇంత బాహాటంగా అవినీతికి పాల్పడుతుంటే ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఏం చేస్తున్నాయని ఆయన నిలదీశారు.

## ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తాం

ముఖ్యంగా వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల జాప్యంపై ఆయన నిప్పులు చెరిగారు. "మేము క్షేత్రస్థాయికి వచ్చి తట్టి లేపితేనే ముఖ్యమంత్రి నిద్ర లేస్తున్నారని... మేము ప్రాజెక్టులను విజిట్ చేసిన వెంటనే ఆయన రివ్యూలు నిర్వహిస్తున్నారు" అంటూ ఎద్దేవా చేశారు. దేవాదుల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును హరీశ్ రావు ఎండగట్టారు. తమ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, ఒక్క ఎకరా భూమిని కూడా సేకరించలేదని, కొత్తగా ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేదని విమర్శించారు. దేవాదుల తమకు మొదటి ప్రాధాన్యత అని చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు పొంతన లేదని, కేవలం డెడ్ లైన్లు మార్చుకుంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. పేదల ఆరోగ్యం కోసం కేసీఆర్ 'హెల్త్ సిటీ' నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం 'ఫ్యూచర్ సిటీ' కలలు కంటున్నారని హరీశ్ రావు విమర్శించారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసుతోనే వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను అటకెక్కించారని ఆరోపించారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితి దయనీయంగా మారిందని, ఏడాదిన్నరగా గుండె ఆపరేషన్లు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాము ఏర్పాటు చేసిన మూడు ఆక్సిజన్ ప్లాంట్లలో ప్రస్తుతం ఒక్కటి కూడా పనిచేయకపోవడం ఈ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పాలనలో విఫలమైన ప్రభుత్వంపై ఇకనుంచి రాజీలేని పోరాటం చేస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. "రెండేళ్లు ఓపిక పట్టాం.. ఇక గల్లా పట్టి అడుగుతాం" అంటూ ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. అసెంబ్లీలో కెమెరాలు తిప్పకుండా, మైకులు కట్ చేయకుండా తమతో చర్చించే దమ్ము ముఖ్యమంత్రికి ఉందా అని సవాల్ విసిరారు. అభివృద్ధి పనుల్లో ఇదే నిర్లక్ష్యం కొనసాగితే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన దీక్షలకు దిగుతామని ఆయన హెచ్చరించారు.

## అమెరికా డీల్‌తో దేశాన్ని అమ్మేశారు..

ప్రధాని విమర్శలను ఆయన వైపుకే మళ్లిస్తూ.. అసలైన సిగ్గుచేటు ఏంటో రాహుల్ వివరించారు.

అసలైన సిగ్గుచేటు ఏది?

"నరేంద్ర మోదీ గారూ, అహింసతో కూడిన శాంతియుత నిరసనలు ప్రజాస్వామ్యానికి పునాదులు. మా కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలపడం సిగ్గుచేటని మీరు అంటున్నారు. కానీ, సెక్స్ అఫెండర్ జెఫ్రీ ఎప్ స్టీన్ ఫైల్స్ లో మీ పేరు, మీ స్నేహితుడి పేరు, మీ కేంద్ర మంత్రి పేరు బయటపడటం కంటే సిగ్గుచేటు మరొకటి ఉంటుందా? దీనికి మీరు ఏం సమాధానం చెబుతారు?" అని రాహుల్ నిలదీశారు.

దేశాన్ని అమ్మేశారు..

అమెరికాతో ట్రేడ్ డీల్ ద్వారా మీరు దేశాన్ని అమ్మేశారని, ఆ రహస్య ఒప్పందమే దేశానికి అసలైన అవమానమని రాహుల్ ధ్వజమెత్తారు. గాంధీజీ, భగత్ సింగ్ చూపిన పోరాట మార్గాన్ని అనుసరిస్తుంటే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోందని ఆయన ప్రశ్నించారు. నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ నేతల కుటుంబ సభ్యులను వేధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

ఇదీ నేపథ్యం..

ఇటీవల వెలుగులోకి వచ్చిన 'ఎప్ స్టీన్ ఫైల్స్' లో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేరు ఉన్నట్లు వస్తున్న ఆరోపణలను అస్త్రంగా చేసుకున్న రాహుల్ గాంధీ.. ప్రధాని చేసిన 'నగ్న రాజకీయాల' విమర్శను తిప్పికొట్టారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అవమానించవద్దని ఆయన హితవు పలికారు.

## హైందవ ధర్మంపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు పూర్తి మద్దతు

కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ, సభలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "హెరిటేజ్ సంస్థ మా కుటుంబ వ్యాపారం. ప్రభుత్వ సహకారం లేకుండా నీతి, నిజాయతీతో నిలబడింది. ఇప్పటివరకు హెరిటేజ్ నుంచి ఒక్క కేజీ నెయ్యిని కూడా ప్రభుత్వ శాఖలు కొనుగోలు చేయలేదు. అయినా వారి పత్రికలో మా సంస్థపై వ్యతిరేక కథనాలు రాశారు. రోజూ 20 లక్షల లీటర్ల పాలు సేకరిస్తూ నిజాయతీగా వ్యాపారం చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. నెయ్యి వ్యవహారాన్ని హెరిటేజ్ డెయిరీకి ముడిపెట్టే ప్రయత్నాన్ని ఆయన తప్పుబట్టారు. వివాదానికి కేంద్రంగా ఉన్న పూణేలోని ఇందాపూర్ డెయిరీ గురించి సీఎం వివరణ ఇచ్చారు. "ఇందాపూర్ డెయిరీ అనేది ఒక ప్రసిద్ధ కో-మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థ. అది కేవలం హెరిటేజ్‌కు మాత్రమే కాకుండా మదర్ డెయిరీ, బ్రిటానియా, పతంజలి, డిమార్ట్, రిలయన్స్, దొడ్ల, అముల్ వంటి అనేక పెద్ద కంపెనీలకు ఉత్పత్తులను తయారు చేసి సరఫరా చేస్తోంది. అలాంటి సంస్థపై ఆరోపణలు చేస్తూ, దానికి హెరిటేజ్‌ను ముడిపెట్టడం దురదృష్టకరం" అని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "భారతీ సిమెంట్స్‌ను ప్రభుత్వ హౌసింగ్ పథకాలు, ఇతర ప్రాజెక్టులలో వినియోగించారు కదా?" అని ప్రశ్నించారు. నేరస్తులు ఏ విధంగా ఇతరులను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తారనడానికి ఇదే పెద్ద ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. రాజమండ్రిలో పాల కల్తీ ఘటనపై చర్చ జరగకుండా మండలిని అడ్డుకున్నారని గుర్తుచేశారు. "తప్పు చేసిన వాళ్లే ఇప్పుడు మమ్మల్ని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. గత పాలకులు చేసిన తప్పులను ముందు ఒప్పుకోవాలి" అని హితవు పలికారు. దేవాలయాల పవిత్రతను దెబ్బతీయవద్దని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. హైందవ ధర్మంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని చంద్రబాబు ప్రకటించారు. ఏ మతానికి చెందిన వారి మనోభావాలను దెబ్బతీసే అధికారం ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కల్తీ ఘటనలపై చర్చించి కఠిన చర్యలు తీసుకుంటుందని, హెరిటేజ్ వంటి సంస్థలు ఎప్పుడూ తప్పుడు పనులు చేయవని భరోసా ఇచ్చారు.

## కేంద్రం తేల్చాకే ఎన్నికలు నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై కీలక చర్చ జరిగినట్లు సమాచారం.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్

ఇటీవల రాష్ట్రంలో జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. సుమారు 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 80 శాతానికి పైగా స్థానాలను కైవసం చేసుకుని మంచి జోరు మీద ఉంది. ఇదే ఊపులో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు కూడా పూర్తి చేయాలని పార్టీ నాయకత్వం భావించింది. అయితే, ఎన్నికల హామీ అయిన బీసీ రిజర్వేషన్ల పెంపు అంశానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తాజా నిర్ణయంతో స్పష్టమవుతోంది. కేబినెట్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీ తీర్మానాన్ని, బిల్లును ఇప్పటికే కేంద్రానికి పంపామని, దానిపై ఎలాంటి నిర్ణయం వస్తుందో వేచిచూద్దామని మంత్రులతో అన్నట్లు తెలిసింది. కేంద్రం నిర్ణయం తర్వాతే పరిషత్ ఎన్నికల ప్రక్రియను మొదలుపెట్టాలని, అప్పటివరకు ఆగడం మేలని సీఎం సూచించగా, మంత్రులు కూడా ఏకగ్రీవంగా అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దీంతో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేంత వరకు తెలంగాణలో పరిషత్ ఎన్నికల సందడి మొదలయ్యే అవకాశం లేదు.

## ఇది మహాపచారం... గత ప్రభుత్వ పెద్దలు బాధ్యత తీసుకోకపోవడం దుర్మార్గం: కల్తీ నెయ్యిపై సీఎం చంద్రబాబు

అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం జరిగిందని, ఇది దేవుడికే అపచారం చేసిన మహా పాపమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. మంగళవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలో సంచలన విషయాలు ఆధారాలతో సహా ఉన్నాయని అన్నారు. పక్కా ప్రణాళికతో, వ్యవస్థీకృతంగా ఈ స్కామ్‌కు పాల్పడ్డారని, శ్రీవారి నైవేద్యానికి వాడే నెయ్యిని ప్రమాదకరమైన రసాయనాలు, జంతువుల కొవ్వుతో కల్తీ చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేవుడి విషయంలో జరిగిన ఈ మహా పాపంపై గత ప్రభుత్వ పెద్దలు బాధ్యత తీసుకోకుండా, బుకాయించడం దుర్మార్గమని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ కుంభకోణానికి బీజం టెండర్ నిబంధనల మార్పుతోనే పడిందని చంద్రబాబు వివరించారు. తమకు అనుకూలమైన, అనర్హత ఉన్న సంస్థలకు కాంట్రాక్ట్ కట్టబెట్టేందుకు గత ప్రభుత్వం నిబంధనలను పూర్తిగా నీరుగార్చిందని ఆరోపించారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలనే నిబంధనను పూర్తిగా తొలగించారు. నెయ్యి తయారీలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించారు. డైరీల వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారు. సాంకేతిక అధ్యయనం, ఫీల్డ్ విజిట్ వంటి కీలక ప్రక్రియలకు పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. ఈ మార్పులతో అర్హత లేని 'బోలే బాబా', 'వైష్ణవి డైరీ' వంటి షెల్ కంపెనీలకు నెయ్యి సరఫరా చేసే అవకాశం కల్పించారని సీఎం పేర్కొన్నారు.

జంతువుల కొవ్వు, డిటర్జెంట్లతో కల్తీ

సరఫరా చేసిన నెయ్యి అసలు నెయ్యే కాదని, అది రసాయనాల మిశ్రమమని సిట్ నివేదికలోని అంశాలను చంద్రబాబు ఉటంకించారు. నెయ్యి తయారీకి రిఫైన్డ్ పామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను బేస్‌గా వాడారని తెలిపారు. రంగు కోసం 'బీటా కెరాటిన్', వాసన కోసం 'ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్', నురుగు కోసం డిటర్జెంట్లలో వాడే 'లబ్సా యాసిడ్' వంటి ప్రమాదకర రసాయనాలు వాడినట్లు వెల్లడించారు. అంతేకాకుండా, 2024 జూలైలో వచ్చిన ఎన్డీబీ నివేదిక ప్రకారం నెయ్యిలో జంతువుల కొవ్వు (బీఫ్ టాలో) అవశేషాలు ఉన్నట్లు తేలిందని, ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో భారీగా లంచాలు చేతులు మారాయని చంద్రబాబు ఆరోపించారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న బ్యాంకు ఖాతాలో రూ.4.69 కోట్ల లంచం డబ్బును సిట్ గుర్తించిందని తెలిపారు. కిలో నెయ్యికి రూ.25 చొప్పున చిన్నపన్న కమీషన్ డిమాండ్ చేశారని ఆరోపించారు. ప్లాంట్ తనిఖీలకు వెళ్లిన అధికారులకు ఖరీదైన ఫోన్లు, బంగారం, వెండి నాణేలు లంచంగా ఇచ్చి అనుకూల నివేదికలు తెచ్చుకున్నారని అన్నారు. 2022లోనే సీఎఫ్టీఆర్ఐ ఇచ్చిన నివేదికలో నెయ్యి కల్తీ అని (బీటా సిటోస్ట్రాల్ పాజిటివ్) స్పష్టంగా ఉన్నా, అప్పటి టీటీడీ బోర్డు ఆ నివేదికను తొక్కిపెట్టిందని చంద్రబాబు ఆరోపించారు. బ్లాక్‌లిస్ట్‌లో పెట్టినప్పటికీ 'బోలే బాబా' సంస్థ 'వైష్ణవి', 'మాల్గంగ' వంటి షెల్ కంపెనీల ద్వారా కల్తీ నెయ్యి సరఫరాను కొనసాగించిందని వివరించారు. సిట్ దర్యాప్తులో భాగంగా నకిలీ ల్యాబ్ రిపోర్టులు, ఫేక్ ఇన్వాయిస్‌లు, లంచాల వివరాలున్న డైరీలు, రసాయనాల డ్రమ్ములు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ కేసులో నేరపూరిత కుట్ర (120బి), ఆహార కల్తీ (272, 273), మోసం (420), మత మనోభావాలను దెబ్బతీయడం (295ఎ), అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు చంద్రబాబు సభకు వివరించారు.

## రెండు బడ్జెట్లలో జర్నలిస్టులకు ఒక్క రూపాయి ఇవ్వలేదు

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టి. హరీశ్ రావు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, వారిని చూస్తేనే విసుక్కుంటోందని ఆరోపించారు. ఇవాళ వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను ఇతర బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్ తెచ్చామని, జర్నలిస్టులకు పూర్తి ఉచితంగా సేవలు అందించామని గుర్తుచేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జర్నలిస్టుల సంక్షేమం కోసం రూ.100 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేశారని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బడ్జెట్లలో జర్నలిస్టులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ప్రశ్నించారు. రెండున్నరేళ్లలో ఒక్కరికైనా కొత్త అక్రిడిటేషన్ కార్డు ఇచ్చారా? అని ప్రభుత్వంపై హరీశ్ రావు ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా వెంటనే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసినట్లుగానే జర్నలిస్టుల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్‌కు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలని, లేకపోతే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకంతో సమానంగా జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను కూడా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పసికందు మరణానికి కారణమైన వారిని కఠిన గారాగార శిక్ష వేయాలి ......

### పాప కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి.

### సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్.



మిర్యాలగూడ ఫిబ్రవరి 24 (లోకల్ గైడ్, తెలంగాణ )నాగర్ కర్నూలు జిల్లాలో కమ్మెర గ్రామంలో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన రజక చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని దాడి చేసి రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని దామరచర్ల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు.రజక కులానికి చెందిన చంద్రకళ అతని కుమారుడు గణేశ్ మల్లన్న దేవుని దర్శనానికి వెళుతుండగా కొంతమంది అగ్రకులాల వారు కుల దుర అహంకారంతో అడ్డుకొని పసిపాప మృతి చెందడంపై మంగళవారం సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ ఆవేదన వ్యక్తం చేసినట్లు ప్రకటనలో తెలిపారు. చాకలి కులానికి చెందిన చంద్రకళ ఆమె కొడుకు గణేష్ కోడల్ని కూతురుని బూతులు తిడుతూ దారుణంగా కొట్టడమే కాకుండా రెండు నెలల పసిపాప ఉందని కూడా కనికరం లేకుండా పాప మృతికి కారకులైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు.వారి మీద దాడి హేయమైన చర్య అని తీవ్ర అస్వస్థతతో ఉన్న రెండు నెలల పసిపాప అని కనికరం ఏమాత్రం మానవత్వం లేకుండా రాక్షసుడు లాగా ప్రవర్తించిన వ్యక్తులను కఠినంగా శిక్ష వేయాలని ఈ విధంగా మరొకరు చేయాలంటే భయపడి పోయేలా చట్టాలు తేవాలని సిపిఐ పార్టీ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు.పాప మృతి పై ప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే దోషులను కస్టడీలోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .అలాగే వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. దోషులు ఎంతటి వారైనా శిక్ష పడే దాక కుల మతాల పార్టీలకు అతీతంగా పోరాడాలన్నారు.

## ప్రొసీడింగ్ ఆర్డర్స్ వెంటనే ఇవ్వాలి. సాధన కమిటీ సభ్యుల నిరసన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 24. (లోకల్ గైడ్)గత ప్రభుత్వంలో లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ సభ్యులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 లో నిర్మించిన డబల్ బెడ్రూమ్ ఇల్లు లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేసినప్పటికీ ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వక లబ్ధిదారులకు స్వాధీన పరచకపోవడంతో శిథిలావస్థకు చేరాయని అన్నారు గత ప్రభుత్వం లాటరీ ద్వారా అర్హులను ఎంపిక చేసి పేర్లు ప్రకటించినప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వలేకపోయిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిందని 2024 డిసెంబర్ నుండి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ ఏర్పాటు చేసుకొని అనేక రూపాలలో ఆందోళన చేస్తున్నామని తెలిపారు. మౌలిక సదుపాయాలు కోసం నిధులు కేటాయించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టరేట్ ముందు, పెద్ద గడియారం సెంటర్లో ధర్నాలు, నిరాహార దీక్షలు చేశామని మంత్రి వెంకట్ రెడ్డి లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఇస్తామని ప్రకటించి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కిరాయి ఇండ్లలో ఉంటూ ఇంటి అద్దెలు కట్టుకోలేక కుటుంబాలను పోషించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేసి స్వాధీన పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ సభ్యులు గంజి రాజేష్, ఆవుల అనురాధ, సిరాజుద్దీన్, గిరిజ, గౌసియా, విజయలక్ష్మి, పగిళ్ల జయమ్మ, వెంకటమ్మ, జానీ బి, తదితరులు పాల్గొన్నారు


## ఫిబ్రవరి 27న జరిగే కమ్యూనిస్టు పార్టీ (ప్రథమ మహాసభ) వందేళ్ల సభను జయప్రదం చేయండి.

### సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ పార్టీ, నల్లగొండ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 24. (లోకల్ గైడ్).భూమి,భుక్తి,విముక్తి నినాదంతో ముందుకొచ్చిన కమ్యూనిస్టు పార్టీ, తన వందేళ్ల ప్రయాణంలో ఎన్నో మహత్తర పోరాటాలు చేసిందని, దున్నేవానికే భూమి అనే విప్లవకర నినాదాన్నిచ్చి రైతాంగ ఉద్యమాలను చేసిందని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు. ఫిబ్రవరి 27న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభకు వందేళ్ల సందర్భంగా నిర్వహించే బహిరంగ సభ పోస్టర్లను నల్లగొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ యం యల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఐ.ఎఫ్.టీ. యూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ లు మాట్లాడుతూ మనదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి, 1925లో తన మొదటి మహాసభను జరుపుకుని నేటికి (2025 డిసెంబర్) వందేళ్లు పూర్తయ్యాయని, దేశాన్ని బ్రిటిష్ వలస పాలకులు, ఫ్యూడల్ ప్రభువులు, సంస్థానాధీశులు, స్థానిక రాజులు పచ్చి నిరంకుశంగా పాలన సాగిస్తున్నప్పుడు యీ కమ్యూనిస్టు పార్టీ దేశ ప్రజలకు ఎర్రజెండాగా పరిచయమయిందని, దేశానికి బ్రిటిష్ పాలకుల నుండి స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కావాలని నినదించిందని, ఆ తదనంతర కాలంలో పార్టీ సమాజ మౌలిక మార్పులో కీలక అంశంగా వున్న భూమి సమస్యను కమ్యూనిస్టు పార్టీ తన అజెండాగా చేసుకుని, ప్రజలను భూమి కోసం పోరాటాలలోకి దింపిందని , అసంఖ్యాక విజయాలు సాధించిందని, వలస పాలన కాలంలోనే బొంబాయి, కాన్పూర్, మీరట్ లాంటి నగరాలలో వెలిసిన పారిశ్రామిక కేంద్రాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం కమ్యూనిస్టులు తీవ్రంగా పోరాడారని అన్నారు. యాజమాన్యాల దోపిడీ విధానాలపై కార్మికులు వీధుల్లోకొచ్చారని, కమ్యూనిస్టు పార్టీ కార్మిక వర్గాన్ని కూడగట్టడంతో పాటు, కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నదని, రైతులను సంఘటితపరిచిందని , విద్యార్థులను చైతన్యపరిచేందుకు విద్యార్థి సంఘాన్ని, కవులు కళాకారులను కూడదీసి సాహిత్య, సాంస్కృతిక సంఘాలను ఏర్పాటు చేసిందని, తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నిషేధానికి గురికావాల్సి వచ్చిందని అన్నారు. దేశం, ప్రపంచం మెచ్చదగిన భూ పోరాటాలు, కార్మికవర్గ , ఆదివాసి, రైతాంగ, మహిళా పోరాటాలను సమరశీలంగా కమ్యూనిస్టు పార్టీ నడిపిందని, దేశ ప్రజల ప్రయోజనాల కోసం, నెత్తుటి త్యాగాలతో పోరాడి గొప్ప కీర్తినీ, పేరు ప్రఖ్యాతులనూ సంపాదించుకున్నదని ఆ పోరాట త్యాగాల చరిత్రతో నేడు దేశంలో సాగుతున్న మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని తెలిపారు. ఈనెల 27న జరిగే సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ నాయకులు రావుల వీరేష్,తాలుక వెంకన్న, మాగి క్రాంతి, మామిడాల ప్రవీణ్, ఉడుతలా రామకృష్ణ, జంజీరాల క్రాంతి, శ్రవణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ రాజు నాయక్ ఉప సర్పంచ్ శ్రీను నాయక్ ల చేతుల మీదుగా రూ.46,000 చెక్కు పంపిణీ



మిడ్జిల్ ఫిబ్రవరి 24(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలం పెద్దగుండ్ల తాండ గ్రామపంచాయతీ మర్లబాయి తాండ లో ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మంగళవారం గ్రామానికి చెందిన జరుపుల అలివేలు కి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.46,000 విలువైన చెక్కును గ్రామ సర్పంచ్ రాజు నాయక్ ఉప సర్పంచ్ శ్రీను నాయక్ చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసినకార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ఉప సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేద ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని అర్హత ఉన్నవారు లబ్ధి పొందాలని సూచించారు. గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం తాము నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ శంకర్ నాయక్, కుమార్ నాయక్, రెడ్యా నాయక్, వాస్య నాయక్, భీమ్లా, చందు, దేవుల, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్)నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్ నందు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి భోగ్ బండార్ ఉత్సవము నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్ నందు భారీ ఎత్తున ఉత్సవ ప్రోగ్రాం జరిగినది .ఈ యొక్క ప్రోగ్రాంకు ముఖ్య అతిథులు జిల్లా కలెక్టర్ . బి



చంద్రశేఖర్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి , డిప్యూటీ మేయర్ . అడిషనల్ ఎస్పీ రమేష్, , డి టి డబ్ల్యు చత్రునాయక్ , కార్పొరేటర్ దీప్లా నాయక్ , మాజీ కౌన్సిలర్ ప్రదీప్ , ఉద్యోగ సంఘాల నాయకులు. జగన్ నాయక్. లకావత్ రవి నాయక్ . అడ్వకేట్ రామవత్ నాగార్జున నాయక్. బద్రు నాయక్ మాజీ సర్పంచ్ నరసింహ. కె.నగేష్ నాయక్. రామావత్ రవి నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్. మాజీ సర్పంచ్ నాగరాజు నాయక్. లింగ నాయక్ . సురేందర్ నాయక్ . పాండు నాయక్ . లచ్చు నాయక్ . లోక నాయక్ . వీరు. విజయ్. సందీప్. రాజు. రవి. రంగా. బంజారా ఉద్యోగస్తులు. ప్రజా ప్రతినిధులు. విద్యార్థిని విద్యార్థులు. వివిధ సంఘాల తదితరులు నాయకులు పాల్గొని శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

## 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్2026లో మెడల్స్ సాధించిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 24 . (లోకల్ గైడ్).4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2026 పోటీలు ఫిబ్రవరి 16 నుండి 21 వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం , సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ క్రీడా పోటీలలో నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ కు చెందిన సిబ్బంది విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో మెడల్స్ సాధించి జిల్లా పోలీస్ శాఖకు గౌరవం తీసుకువచ్చారు.ఈ సందర్భంగా నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మెడల్స్ సాధించిన సిబ్బందిని అభినందిస్తూ, వారికి మెడల్స్ అందజేశారు. విధులతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపుతూ శాఖకు మంచి పేరు తీసుకువచ్చినందుకు సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో కూడా మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.యాదాద్రి జోన్-ఎ పరిధిలోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది ఈ క్రీడా పోటీలలో పాల్గొని పలు మెడల్స్ సాధించడం విశేషం.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు రాము, ఆది రెడ్డి, నాగరాజు, ఆర్.ఐలు శ్రీనివాస్, సంతోష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులకు

### , కార్పొరేటర్లు పున్న జ్ఞానేశ్వరి గణేష్, అమీనా పర్వీన సమద్ దంపతులకు సన్మానం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (లోకల్ గైడ్).నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ లోని బిటిఎస్ దుర్గా కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులను, స్థానిక కార్పొరేటర్ పున్న జ్ఞానేశ్వరి గణేష్, 22వ డివిజన్ కార్పొరేటర్ అమీనా ఫర్విన్నా సమద్ దంపతులను మంగళవారం అంబేద్కర్ భవన్ లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడారు.పార్టీలకు అతీతంగా డివిజన్లోని అన్ని కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.సొసైటీ చైర్మన్ నీరుడు వెంకట్ రాములు అధ్యక్షుడు జరిగిన ఈ కార్యక్రమంలో కో -చైర్మన్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల(60)ను బాధితులకు అందజేసిన నల్లగొండ జిల్లా అదనపు ఎస్పీ జి. రమేష్,




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఫిబ్రవరి 24 .(లోకల్ గైడ్).నేటి ఆధునిక కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాదని, అది ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత సమాచారం ఆర్థిక లావాదేవీలకు కీలకమైన వనరు అని అదనపు ఎస్పీ జి. రమేష్ పేర్కొన్నారు.నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సందర్భాల్లో పోగొట్టుకున్న , దొంగతనానికి గురైన సుమారు 60 మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానం (సి ఈ ఐ ఆర్ పోర్టల్ , ఐ ఎం ఈ ఐ ట్రాకింగ్) సహాయంతో పోలీసులు విజయవంతంగా రికవరీ చేశారు. వన్ టౌన్ సిబ్బంది కె సత్యనారాయణ , ఐటి కోర్ టీం సమన్వయంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ఈ ఫోన్లను ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్నారు.రికవరీ చేసిన ఫోన్లను ఈరోజు అదనపు ఎస్పీ జి. రమేష్ స్వయంగా పరిశీలించి, వాటి అసలు యజమానులకు అందజేశారు. తమ ఫోన్లను తిరిగి పొందిన బాధితులు పోలీసు యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ "మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే కంగారు పడకుండా, వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి లేదా ప్రభుత్వం ప్రవేశపెట్టిన . సి ఈ ఐ ఆర్ ( సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ ) పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని అన్నారు.దీనివల్ల ఫోన్ దుర్వినియోగం కాకుండా బ్లాక్ చేయడంతో పాటు, దానిని త్వరగా కనిపెట్టే అవకాశం ఉంటుందిని అన్నారు.అలాగే అపరిచిత వ్యక్తుల నుండి సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనేటప్పుడు బిల్లులు , బాక్సులను తప్పనిసరిగా తనిఖీ చేయాలని తెలిపారు.ఫోన్లలో వ్యక్తిగత ఫోటోలు, బ్యాంకింగ్ వివరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కె శివరాం రెడ్డి, వన్ టౌన్ సిఐ రాజ శేఖర్ రెడ్డి, ఎస్ఐలు గోపాల్ రావు, వెంకట నారాయణ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధిస్తారు : ధనపురి సాగర్




లోకల్ గైడ్ ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 24: హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ 1వ డివిజన్ ఆరేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 23 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అట్టలు మరియు పెన్నులు డివిజన్ కార్పొరేటర్ బారి అపర్ణ జితేందర్ చేతుల మీదుగా అందజేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలను పండుగలాగా భావించాలని, భయపడకుండా, ఇతర విద్యార్థులతో పోల్చుకోకుండా, ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. అలాగే ప్రశ్నపత్రంను మూడు నాలుగు సార్లు చదివి అర్థం చేసుకొని సమాధానం రాయడానికి పూనుకోవాలని సూచించారు. రాబోవు వార్షిక పరీక్షలో ఏ విద్యార్థి అయితే 560 పై మార్కులు సాధిస్తారు వారికి సంస్థ పక్షాన 2016 నగదు పారితోషికం అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేటర్ జితేందర్ గారు మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ను శాలువా మెమొంటోతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సంస్థ సభ్యులు శ్రీధర్ రెడ్డి,ఖ.మన్ సాయి, హిమ సాయి, వి. ఉదయ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల పరిరక్షణ చట్టం తీసుకురావాలి పేట కోర్టు ముందు 2వ రోజుకు చేరిన దీక్షలు



నారాయణపేట ఫిబ్రవరి 24లోకల్ గైడ్ :న్యాయవాదుల వృత్తి నిర్వహణలో తమ బాధ్య తలు నిర్వహిస్తున్న న్యాయ వాదుల పరిరక్షణ చట్టం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా కోర్టు ముందు చేపట్టిన రీలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి.ఇప్పటివరకు జరిగిన దాడులలో దాదాపు 51 మంది న్యాయవాదులు బలైన కారణంగా ప్రభుత్వ పరిశీలనలో ఉన్న న్యాయ వాద పరిరక్షణ బిల్లును వెంట నే చట్టంగా మార్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నలుమూలల నుండి జరుగుతున్న న్యాయ వాద పాదయాత్రలకు మద్ద తుగా నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఆధ్వర్యంలో రెండవ రోజు నిరాహార దీక్ష కొనసాగింది.ఈ దీక్షలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘు వీర్ యాదవ్ సహాయ న్యాయవాది బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ న్యాయవాది ఏజిపి సతీష్ గౌడ్ సుజేంద్ర శెట్టి నిరాహార నిరాహార దీక్షలో కూర్చున్నరు. న్యాయవాదు లకు పూలమాలనేసి ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి మున్సి పల్ స్టాండింగ్ కౌన్సిల్ శివ రాజ్ కూర్చోబెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సాలి నారా యణ పి నరసింహులు యాదవ్ ,విజయభాస్కర్ రెడ్డి టి రామచంద్రయ్య అడ్వకేట్ ప్రవీణ్ కుమార్ నామాజీ, రవికుమార్ ,శ్రీకాంత్ చామకూర, వినోద్ కుమార్, అమిరుద్దీన్ ,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. న్యాయవాదుల దీక్షలకు బి కే ఎస్,వివిధ సంఘాల సభ్యులు మద్దతు పలికారు.

## వైభవంగా ముగిసిన రేణుకా ఎల్లమ్మ జాతర ఆఖరి మంగళవారం పోటెత్తిన భక్తులు



నారాయణపేట ఫిబ్రవరి 24లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లా మండలంలో ప్రసిద్ధి చెందిన లింగంపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాలు మంగళవారంతో వైభవంగా ముగిసాయి.ఈ జాతర 5 వారాలపాటు జరుగుతుంది.ప్రతి మంగళవారం భక్తులు తరలివచ్చి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.గతనెల ప్రారంభమైన అమ్మవారి జాతర ఉత్సవాలు మొదటి వారం మహిళా పూజారి సాయమ్మ భవిష్యవాణి వినేందుకు వివిధ రాష్ట్రాల నుంచి తరలి వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.ఆతరువాత ప్రతి మంగళవారం భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.ఈ ఆఖరి మంగళవారం భక్తులు అమ్మవారి జాతరకు పోటెత్తారు.భక్తులు అమ్మవారిని దర్శించుకుని కోళ్లు,మేకలు బలిచ్చి బోనాలు సమర్పించి తీర్చుకున్నారు.

## పది,ఇంటర్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి చీఫ్ సెక్రటరీ రామకృ ష్ణారావు



నారాయణపేట ఫిబ్రవరి 24:లోకల్ గైడ్ : పదోతరగతి,ఇంటర్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె .రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.ఈ సమావే శానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించబోయే పబ్లిక్ పరీక్షల కోసం విద్య, వైద్య, పోలీసు తదితర సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు, అలాగే పదవ తరగతి (ఎస్ఎస్సి) పబ్లిక్ పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని, మాస్ కాపీయింగ్, చీటింగ్, మాల్‌ప్రాక్టీస్, ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ ఆదేశించారు.విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి యోగితా రాణా మాట్లాడుతూప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులు కూర్చోవడానికి తప్పనిసరిగా డబుల్ డెస్క్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని, గాలి, వెలుతురు సదుపాయం కలిగిన తరగతి గదులు ఉండేలా చూడాలని సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఆశా వర్కర్ల ద్వారా హెల్త్ డెస్కులు ఏర్పాటు చేయాలని సూచించారు.మాస్ కాపీయింగ్, పేపర్ చిట్స్ లేదా ఇతర మార్గాల ద్వారా చీటింగ్ అక్రమాలకు పాల్పడే వారికి ఉపేక్షించరాదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని స్పష్టం చేశారు. సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి సిట్టింగ్ స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి చీటింగ్ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా ఉండేలా చూడాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి బి.ఎన్.ఎస్ సెక్షన్ 163, సి.ఆర్.పి.సి సెక్షన్ 144 అమలు చేయాలని ఆదేశించారు.ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వాటిని పోలీస్ పహారాలో పరీక్షా కేంద్రాలకు తరలించి, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచాలని సూచించారు. ప్రశ్నాపత్రాల కవర్లను పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు మాత్రమే సీసీటీవీ నిఘాలో తెరవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల సమయంలో మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విద్యార్థులు పరీక్షకు గరిష్టంగా 5 నిమిషాల ఆలస్యంతో వచ్చినా అనుమతించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో క్లాక్ రూమ్ ఏర్పాటు చేసి, విద్యార్థులు తెచ్చే పుస్తకాలు, బ్యాగులు, ఇతర వస్తువులను అక్కడే ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ మరియు అవసరమైన స్టేషనరీతో మాత్రమే విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో ప్రవేశం కల్పించాలని తెలిపారు. హాల్ టికెట్లను వెబ్‌సైట్ లేదా వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహించబోయే ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలను నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను ఎస్.పి.డాక్టర్ వినీత్ ఆర్.డి.ఓ.రామచందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల లోటుపై నేతల దృష్టి

## గంగారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శన

అంగన్వాడీ సమస్యలపై దొంతి శేఖర్ ముదిరాజ్ ఆరా



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:గంగారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతుల లోటుపై స్థానిక నేతలు సమీక్ష నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొంతి శేఖర్ ముదిరాజ్ హెడ్మాస్టర్ సుభాష్‌తో పాటు ఉపాధ్యాయ బృందంతో సమావేశమై తరగతి గదుల కొరత, తాగునీటి సమస్య, మరుగుదొడ్ల నిర్వహణ లోపాలు, ఫర్నిచర్ అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన వసతులు సమకూర్చే దిశగా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది కొరత, భవనాల దుస్థితి, పోషకాహార సరఫరా సమస్యలపై కూడా దొంతి శేఖర్ ముదిరాజ్ ప్రత్యేకంగా ఆరా తీశారు. చిన్నారుల ఆరోగ్యం, విద్యపై ప్రభావం పడకుండా తక్షణ చర్యలు అవసరమని పేర్కొన్నారు. సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భీమమ్మ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కేవలం ప్రకటనలకే పరిమితం కాక అమలులోనూ కనిపించాలన్నది స్థానికుల అభిప్రాయం.




## పార్టీలకతీతంగా కార్పొరేషన్ లో డివిజన్ల అభివృద్ధి.

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 24. (లోకల్ గైడ్)నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్టీల కతీతంగా అన్ని డివిజన్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని,నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.మంగళవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ లోని బిటిఎస్ దుర్గా కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులను , స్థానిక కార్పొరేటర్ పున్న జ్ఞానేశ్వరి గణేష్, 22వ డివిజన్ కార్పొరేటర్ అమీనా ఫర్హానా సమద్ దంపతులను అంబేద్కర్ భవన్ లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆరు నెలలలో డివిజన్లోని అన్ని కాలనీలకు 24 గంటలు తాగునీరు సరఫరా అయ్యే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కాలనీకి సంబంధించి కలెక్టరేట్ సమీపంలో ఉన్న స్మశాన వాటికకు రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. డివిజన్లో ఏ సమస్య ఉన్న తన దృష్టికి, స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీగా, గ్రీన్ సిటీగా అభివృద్ధి చేసుకొని ఇతర కార్పొరేషన్లకు ఆదర్శంగా నిలుపుతామన్నారు .ఈ కార్యక్రమంలో నీరుడు వెంకట్ రాములు, రావిరాల అంజయ్య, ఎంవిఎల్ వెంకట్రావు, నామ చిన వెంకట్ రాములు, లింగం పిచ్చయ్య, నామ పరమేశ్వర్, ఈసారపు కృష్ణమూర్తి, రావిరాల రామలచ్చయ్య, ఈసారపు నరసింహరాజు, కాటిక వెంకటేశ్వర్లు, ముత్యాల సర్వయ్య,అద్దంకి రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన గడ్డ అభివృద్ధికి ఎన్ఆర్ఐల భారీ విరాళం..

అమెరికా పర్యటనలో ఆనాడు ఎన్ఆర్ఐ లను కలిసిన ఎమ్మెల్యే నాయిని..



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి24(లోకల్ గైడ్ న్యూస్):శుక్రవారం రోజున కేఎంసీ మౌలిక సదుపాయాల కోసం రూ.10 కోట్లు ప్రకటించిన ప్రవాస భారతీయులు..క్యాంపు కార్యాలయంలో మీడియ ముఖంగా అభినందించిన ఎమ్మెల్యే నాయిని.స్వదేశం పట్ల మమకారం, పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో ఎన్ఆర్ఐల బృందం ముందుకు వచ్చిందని తెలియజేశారు. హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి వెల్లడించారు.శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గతంలో అమెరికాలో పర్యటించిన క్రమంలో అమెరికాలో స్థిరపడిన ఎన్ఆర్ఐ లను ప్రత్యేకంగా కలసి వరంగల్ వాసులుగా నగరానికి మీవంతు సహకారం అందించాలని కోరారు.ఈ మేరకు డాక్టర్ సుజీత్ కుమార్ నేతృత్వంలోని సుమారు 200 మంది ఎన్ఆర్ఐలు కలిసి కాకతీయ మెడికల్ కాలేజ్ (కేఎంసీ) మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.10 కోట్ల విరాళం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆధునిక వైద్య పరికరాలు, అదనపు వార్డులు, రోగుల కోసం అవసరమైన సౌకర్యాలు, విద్యార్థులకు శిక్షణ వనరులు వంటి అంశాలపై ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో వేలాది మంది ప్రజలు కేఎంసీ ఎంజీఎం ఆసుపత్రులపై ఆధారపడుతున్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇవే ప్రధాన వైద్య కేంద్రాలు. ఈ విరాళం ద్వారా అత్యాధునిక సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి పరికరాల ఏర్పాటు, అత్యవసర వైద్య విభాగాల బలోపేతం, శస్త్రచికిత్స సదుపాయాల విస్తరణకు దోహదం కానుంది.ఇటీవలి కాలంలో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి సదుపాయాలు, విద్యాసంస్థల అభివృద్ధి వంటి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలోనూ అదే దిశగా పురోగతి సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, "విదేశాల్లో స్థిరపడినా స్వగ్రామ అభివృద్ధి కోసం ఇంత పెద్ద మొత్తాన్ని ప్రకటించడం గర్వకారణం. ఇది కేవలం విరాళం కాదు, వరంగల్ పశ్చిమ ప్రజల ఆరోగ్య భద్రతకు పెట్టుబడి" అని అన్నారు. ఎన్ఆర్ఐల సేవాభావం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.మన వరంగల్ నుంచి విద్యను అభ్యసించే విదేశాల్లో స్థిరపడిన అందరూ వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కె ఎం సి ప్రిన్సిపాల్ సంధ్యారాణి,ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్ పాల్గొన్నారు.

## సత్తుపల్లి మున్సిపాలిటీలో ......



సత్తుపల్లి:లోకల్ గైడ్ : సత్తుపల్లి పట్టణం, లలిత కుమారి హాస్పిటల్ రోడ్ లో శ్రీ ఆంజనేయ స్వామి గుడి లో పూజా కార్యక్రమం భక్తులు తో కలిసి అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్న ..... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆకుటి బాబురావు, మంగతాయారు కుమార్తెవధువు చి " మానస వివాహం సందర్భంగా వారిని ఆశీర్వాదించిన .రాగమయి దయానంద్ .. లలిత కుమారి హాస్పిటల్ రోడ్ లో చారి ఇటీవల గుండె కు స్టంట్ వెయ్యగా వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించిన.రాగమయి దయానంద్ ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారం, కౌన్సిలర్ విరివాడ అపర్ణ భూషణం,కౌన్సిలర్ హకీమ్,సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య,సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు....

## ఖమ్మం భూదాన్ భూముల్లో గుడిసెల తొలగింపు నిరంకుశ చర్య.

పోలీస్ బలగాలతో పేదలపై ప్రతాపం.--

భూదాన్ భూముల్లో నివాసం ఉంటున్న పేదలందరికీ ఇండ్ల స్థలాలు కే




ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం నగర శివారులోని భూదాన్ భూముల్లో పేదల గుడిసెల కూల్చివేత పై ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా తీవ్రంగా ఖండించారు.భూదాన్ భూముల్లో పేదలు గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని దాదాపుగా 650 కుటుంబాలకు పైగా ఇక్కడ నివాసం ఉంటున్నారని, భారీ పోలీసు బలగాలతో ఎటువంటి సమాచారం లేకుండా, జెసిబి లతో కూల్చివేయడం అమానుషమని, ఆయన అన్నారు. భయాందోళన వాతావరణంలో తెల్లవారుజామున 3 గంటల నుండే జెసిబిల సహాయంతో కూల్చివేతలకు శ్రీకారం చుట్టారని, ఇది అన్యాయమైన చర్య, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాము. పేదల పక్షాన న్యాయపరమైన పోరాటాలకు సిద్ధంగా ఉంటాం. షేక్ బాజీ బాబా(జిల్లా అధ్యక్షుడు) ముస్లిం లీగ్ పార్టీఖమ్మం జిల్లా.

## స్వర్ణ భారతి ట్రస్ట్ ముచింతల్ లో జరిగే సర్పంచుల శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న షాద్ నగర్ శాసనసభ్యులు శంకరయ్య



లోకల్ గైడ్ కేశంపేట :సర్పంచుల శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ లు చింతకుంటపల్లి గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామం లో అభివృధి జరగాలి అంటే పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే నిధులు ఇవ్వాలి, అభివృద్ధికి గ్రామం లోని నాయకులు అందరు సహకరిస్తే నే అభివృద్ధి జరుగుతుంది అని తెలియచేసారు. ఎమ్మెల్యే శంకరయ్య స్పందించి రాజకీయం ఎలక్షన్స్ వరకే మీరు ఏ పార్టీ సర్పంచ్ అయినా సరే నా సహకారం ఉంటుంది, గ్రామం లో ఎవరైనా అభివృద్ధిని ఏ పార్టీ వారైనా సరే అడ్డుకుంటే వారితో నేను మాట్లాడుతా మరియు గ్రామ అభివృద్ధికి సహకరిస్త అని తెలియచేసారు.



## ఆడపిల్లలను కాపాడుకోవడం మన బాధ్యత.

ఆడపిల్లలు చదువుకోడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది.




మిర్యాలగూడ ఫిబ్రవరి 24( లోకల్ గైడ్ తెలంగాణ ) మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సిడిపిఓ మమతా ఆధ్వర్యంలో మండల స్థాయి బేటి బచావో బేటి పడావో కార్యక్రమం లో భాగంగా కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది మమత మేడం మాట్లాడుతూ మండల స్థాయిలోని అన్ని డిపార్ట్మెంట్ల వాళ్ళ సహకారంతో. లిబేటి బచావో-బేటి పడావోకార్యక్రమంలో ఆడపిల్లల్ని కాపాడుకోవడం అందరి బాధ్యత, ఆడపిల్లలు



చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు ఉన్నాయి. ఆడపిల్లలు వద్దు అనుకున్న వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలో వేయగలరు అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదు అని తెలియజేశారు. ఎమ్మార్వో శ్రీనివాస్ మాట్లాడుతూ బాలలకి భద్రత కల్పించాల్సిన బాధ్యత అందరి పైన ఉంది అన్ని డిపార్ట్మెంట్లో కలిసి పనిచేసినట్లైతే సమస్యలను తగ్గించగలుగుతాము అని తెలియజేశారు. ఎంపీడీవో శేషగిరి శర్మ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన బాలల పరిరక్షణ కమిటీలు పర్యవేక్షణ చేస్తూ గ్రామాలలో ఆడపిల్లల చదువు గురించి ఆడపిల్లల భద్రత గురించి అక్రమ దత్తత గురించి డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలి అని, బాల్య వివాహాలు చేసుకోకూడదు అని అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరికీ ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మొయినుద్దీన్ మండల విద్యాధికారి ధర్మానాయక్ ,ఏపీఎం దిలీప్ నిజాముద్దీన్, కార్మిక అధికారి శేషారత్నం జిల్లా బాలల పరిరక్షణ విభాగం రమనీ పోలీసు శాఖ నుండి పిసి ఉషా , అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు రాధిక, వాణి ,నిహారిక పాల్గొన్నారు.

## పసిపాప మరణానికి కారణమైన వారి పై చర్యలు తీసుకోవాలి



మిర్యాలగూడ ఫిబ్రవరి 24 (లోకల్ గైడ్,తెలంగాణ )నాగర్ కర్నూలు జిల్లాలో కమ్మెర గ్రామంలో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన రజక చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని దాడి చేసి,రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ నాయకులు పట్టణ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ డిమాండ్ చేశారు.మల్లన్న స్వామి దర్శనం కోసం వెళ్లిన రజక బిడ్డ చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని దాడి చెయ్యడం తో రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన అగ్ర కులస్తుల పై చర్యలు తీసుకోవాలని ఆమె కొడుకు గణేష్ కోడల్ని కూతురుని బూతులు తిడుతూ దారుణంగా కొట్టడమే కాకుండా రెండు నెలల పసిపాప ఉందని కూడా కనికరం లేకుండా వారి మీద దాడి చేయడంతో తీవ్ర అస్వస్థతతో రెండు నెలల పసిపాప మృతి చెందింది ఈ సంఘటనకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్ చేస్తూ,మరెవ్వరు ఇలాంటి దుర్గతానికి పాల్పడ కుండా ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకోవాలన్నారు.

### సౌత్ కోస్టల్ రైల్వే జోన్ కలపకూడదని కోరుతూ

## రైల్వే స్టేషన్ మాస్టర్ కు వినతిపత్రం...



మధిర,ఫిబ్రవరి 24 (లోకల్ గైడ్): మధిర రైల్వే స్టేషన్ పరిదిని విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడబోయే సౌత్ కోస్టల్ రైల్వే జోన్ కలపకూడదని కోరుతూ,ప్రస్తుతం ఉన్నట్లుగా సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న సౌత్ సెంట్రల్ రైల్వే జోన్లోనే ఉంచాలని ఈరోజు సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మధిర స్టేషన్ మాస్టర్ కు వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ ప్రస్తుతం సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో సికింద్రాబాద్ డివిజన్లో ఉన్న మధిర రైల్వే స్టేషన్ ను కొత్తగా ఏర్పాటు చేసిన విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలో విజయవాడ డివిజన్ లో కలుపబోతున్నారు.దీని వలన మధిర ప్రజలక ఎన్నో ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది.మధిర ప్రాంతం ఎంతో చరిత్ర కలిగినది.ఇక్కడికి దగ్గరలో ప్రముఖ పుణ్య క్షేత్రాలైన జమలాపురం,నెమలి, పెనుగంచిప్రోలు లాంటి ప్రదేశాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రయాణీకులు మధిర రైల్వే స్టేషన్ నుండి నిత్య తమ తమ అవసరాల నిమిత్తం మధిర రైల్వే స్టేషన్ నుండి నిత్యం వేలాది మంది ప్రయాణిస్తుంటారు.మధిరలోని రైల్వేల పనులకు సంబంధించి ఏదైనా సమస్య వస్తే ప్రస్తుతం మాకు దగ్గర లో ఉన్న సికింద్రాబాద్లోని సౌత్ సెంట్రల్ రైల్వే కార్యాలయంకు వెళుతుంటాము. మధిర స్టేషన్కు సంబంధించిన రైల్వే పసుల నిమిత్తం అధికారులకు వినతి పత్రాలు సమర్పించాలంటే మధిర కు దూరంగా ఉన్న విశాఖపట్నంలో ఉండే సౌత్ కోస్టల్ రైల్వే జోన్కు వెళ్ళాలంటే వ్యయ ప్రయాసలతో అనేక ఇబ్బందులు పడాల్సి ఉంటుంది.విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి మధిర రైల్వే స్టేషన్ ను కలిపితే మధిరలో రైల్వే స్టేషన్లో పలు రైళ్ళు అగే పరిస్థితి ఉండదు.పాలన పరమైన ఇలాంటి ఇబ్బందులు ఎన్నో ఉంటాయి. కావున మధిర రైల్వే స్టేషన్ను ఎప్పటి వలే సికింద్రాబాద్లోని సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోనే ఉంచాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు,పట్టణ,మండల కార్యదర్శులు పడకండి మురళి,మందా సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామకృష్ణ, తేలప్రోలు రాధాకృష్ణ,జి.వెంకటేశ్వర్లు,మేరీ కృష్ణకుమారి, మల్లికార్జున్,జ్యోతి,తదితరులు, పాల్గొన్నారు,...

## గుడ్డి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలి, ఫిక్స్ డ్ వేతనం కోసం నినదించిన ఆశాలు,

ఉద్రిక్తంగా మారిన చలో హైదరాబాద్,

అడుగడుగునా పోలీసుల నిర్బంధాలు,

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం,ఆశల అరెస్టులపై సిఐటియు ఖండన,




ఎర్రుపాలెం, ఫిబ్రవరి 24 (లోకల్ గైడ్ ):తమ న్యాయమైన సమస్యలు ప్రభుత్వానికి విన్నవించుకోవడానికి వెళ్తే అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని ఆశల సమస్యలు వినడానికే సిద్ధంగా లేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇది ప్రజా పాలన ప్రభుత్వశీ అని ఎలా చెప్పుకుంటుందని కళ్ళు మూసుకుపోయిన ఈ గుడ్డి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు కళ్యాణ వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తపరిచారు.ఆశా కార్యకర్తలు ఫిక్స్ డ్ వేతనం అమలు పరచాలని పలు డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చి పెద్ద ఎత్తున సోమవారం తరలి వెళ్లిన ఆశా కార్యకర్తల పైన పోలీసులు దౌర్జన్యంగా ప్రవర్తించి అరెస్టులు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అక్రమ అరెస్టులను ఖండించారు.ఈ సందర్భంగా కళ్యాణం మాట్లాడుతూ పోలీసుల వలయాలను ఛేదించుకొని హైదరాబాదు చేరుకున్న ఆశ కార్యకర్తలను నిర్బంధించారని మహిళలని చూడకుండా పోలీసులు ఈడ్చివేశారని ఈ ఘటనలో పలువురు ఆశ కార్యకర్తలకు గాయాలయ్యాయని అన్నారు.సోయి లేకుండా ఈ ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు.రాష్ట్రంలో 30 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని వీరిలో అత్యధికులు బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలేనని అన్నారు.శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో రోడ్డు ఎక్కాల్సి వచ్చిందని అన్నారు.పెండింగ్ వేతనాలు వేతనాల పెంపు ఉద్యోగ భద్రత 50 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ నేటికీ అమలు కాలేదని విమర్శించారు.ఆశాల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉవ్వెత్తున పోరాటాలు ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశలకు తగిన నిధులు కేటాయించాలని 18 వేల రూపాయల ఫిక్సిడ్ వేతనం అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఆశాలు ఐక్యంగా నిలబడాలని పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కో కన్వీనర్ దూదిగం బసవయ్య, గామాసు జోగయ్య,నంద్రు సుధారాణి,ఆశ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు....


## పోలీస్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం



నారాయణపేట ఫిబ్రవరి 24:లోకల్ గైడ్ :రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన అరయవ్,అలైన్ 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ మరియు పోలీస్ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ రోడ్డు ప్రమా దాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా డ్రైవర్లకు కలర్ బ్లైండ్, వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అని అలాంటి వారికి చికిత్స ద్వారా కంటి వైద్య పరీక్షలు నిర్వహించు కొని తగిన జాగ ముఖ్యంగా డ్రైవర్లకు సమస్యలు లేకుండా కంటి చూపు సక్రమంగా ఉండటం అత్యవ సరమని తెలిపారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా ఆటో, టాక్సీ డ్రైవర్‌కు కంటి వైద్య పరీక్షలు నిర్వహించా లనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని, ఈ కార్యక్రమంలో అవసరమైన వారికి ఉచి తంగా కళ్లద్దాలు అందించ డమే కాకుండా, తగిన చికిత్సలు కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించబడతాయని ఎస్పీ వివరించారు.డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై పలు ముఖ్య సూచనలు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్ప నిసరిగా పాటించాలని, ట్రాఫి క్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ మరియు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయం లో సెల్ ఫోన్ వినియోగించ రాదని, అలసట లేదా నిద్రలే మి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, ప్యూసీ, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసు కోవాలని, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొ న్నారు.ఈ శిబిరం ద్వారా మొత్తం 70 మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్ర తపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహ కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సి ఐ.శివ శంకర్, ఆర్ ఐ లు నరసింహ, విజయ్ భాస్కర్, కంటి వైద్య నిపుణు లు డాక్టర్ లు సునీల్,మల్లికా, సాయి ఆదిత్య, కనిగిరి శేఖర్ టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య, ఆర్ ఎస్సై లు శ్వేత, శిరీష, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

## వైరా మండల శాఖ పిఆర్టియు ఆధ్వర్యంలో

20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు దంపతులకు ఘన సన్మానం..



ఖమ్మం :లోకల్ గైడ్ :వైరా మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ గా ఘన విజయం సాధించిన ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు కు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించిన పిఆర్టియు వైరా మండల శాఖ ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఆర్టియు వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ లయన్ కంటి ఆసుపత్రి ద్వారా ఎంతో మందికి నేత్రదానం ప్రసాదించి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నిలిపిన ఉండ్రు శ్యాంబాబు ఎన్నికలలో 20వ వార్డు కౌన్సిలర్గా నిలబడి భారీ మెజారిటీతో గెలుపొందటం నిజంగా వారి సేవా భావానికి తాత్కారమని తెలియజేశారు. మనం ఒకరికి సహాయం, సేవ చేస్తే అది ఏదో ఒక రూపంలో భగవంతుడు మళ్ళీ మనకు బహుమతిగా ఇస్తాడు అనటానికి శ్యాంబాబు వరలక్ష్మి వారి విజయం ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. పిఆర్టియు వైరా మండల ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ద్వారా వైరా మండలంలోని అనేక పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించి విద్యాభివృద్ధి కోసం విశేషమైన కృషి చేశారని కొనియాడారు. లయన్ డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ మిత్రులతో నాకు చాలా సత్సంబంధాలు ఉన్నాయని, ఈ రోజున మా విజయానికి అభినందనలు తెలియజేయడం కోసం ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు సీనియర్ బాధ్యులు గన్నవరం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, మహిళా సీనియర్ బాధ్యులు సునీత, సరస్వతి రూప, వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, సీనియర్ బాధ్యులు ప్రభాకర్, పోలూరి సనత్ కుమార్, రాగి సురేష్, మహబూబ్ అలీ, ఊరుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కార్యాలయంలో ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం



సిద్దిపేట జిల్లా (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట సమీకృత జిల్లా సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో యువత కి ఉద్యోగ ఉపాధి అందించడం కోసం పరిశ్రమలు స్థాపన ముఖ్యమైనదని. టీజీ - ఐ పాస్ లో వివిధ పరిశ్రమలు నెలకొల్పడానికి దరఖాస్తు పెట్టుకున్న అన్ని ఆయా డిపార్ట్మెంట్ వారిగా క్షేత్రస్థాయిలో వెరిఫై చెయ్యాలని ఒకవేళ యూనిట్ నెలకొల్పడానికి సుముఖంగా లేనియెడల డిలీట్ చెయ్యాలని తెలిపారు. ఈ కమిటీలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్ రామ్, ఎల్డిఎం హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.





## కొమిరిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ముస్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళకు ఘన సన్మానం



వైరా:లోకల్ గైడ్ :వైరాలో కొమిరిశెట్టి శ్రీధర్ చిట్ఫండ్ కంపెనీ నందు నూతనంగా మొట్టమొదటిసారిగా మహిళా మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కాపా చంద్రకళను మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ను 2 వార్డ్ కౌన్సిలర్ తిరుపతి శివకుమారి12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత 13 వ వార్డు కౌన్సిలర్ ముల్లపాటి విజయలక్ష్మిని వారి ఇంటి వద్ద అత్యంత ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ కాప చంద్రకళ మాట్లాడుతూ ఆరో వార్డు ప్రజలు నన్ను గెలిపించి నందు కు ముందు గా కృతజ్ఞతలు తెలియాచేశారు. వైరా మున్సిపాలిటీ అందరి కౌన్సిలర్ల సహకారంతో నెంబర్ వన్ గా ఉంచుతానని పారదర్శకతతో పనిచేస్తామని అవినీతి రహిత పాలన అందించటమే నా ముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు వార్డులలో ముఖ్యమైన సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్ మెంబర్లు ఆరుగురు మహిళలు కౌన్సిలర్ గా ఎన్నిక కావడం సంతోషమని జిల్లాలోని లయన్ మెంబర్లు నలుగురు మున్సిపల్ చైర్పర్సన్లుగా ఎన్నికయ్యారని ఈ సందర్భంగా తెలిపారు సేవే మార్గంగా పనిచేస్తూ సమాజంలో ఉన్న ప్రజలకు సేవలందించడం ద్వారానే ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాబడ్డారని ఆయన అన్నారు. వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ముళ్ల పాటి సీతా రాములు మాట్లాడుతూ మున్సిపాలిటీని జిల్లాలోని మోడల్ మున్సిపాలిటీగా మునిసిపల్ చైర్మన్ చంద్రకళ సహకారంతో ముందు ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి లగడపాటి ప్రభాకర్ రావు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు చింతోజు నాగేశ్వరరావు పెనుగొండ ఉపేందర్ రావ్ గద్దె నీరజ చెరుకూరి శ్రీనివాసరావు నంబూరి రామారావు నంబూరి శ్రీనివాసరావు ఏపూరి రాజారావు కొల్లా రాంబాబు కట్ల సురేష్ మిట్టపల్లి శ్రీనివాసరావు శ్రీనివాసరావు సుగ్గల మాధవి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 . (లోకల్ గైడ్). మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. పదవ తరగతి పరీక్షల ఏర్పాట్ల విషయమై మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇందుకుగాను ఆయా శాఖల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపును ఇచ్చిందని, తర్వాత పరీక్షకు హాజరయ్యే వారిని ఎట్టి పరిస్థితులలో అనుమతించరని తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు 109 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో రెగ్యులర్,ప్రయివేట్ విద్యార్థులు మొత్తం కలుపుకొని 19835 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రధాన ద్వారం వద్ద తనిఖీకి మనుషులను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించడం జరగదని, అందువల్ల పరీక్ష కేంద్రం వద్ద క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రం పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన బస్సులు నిర్వహించాలని, విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పంచాయతీ అధికారి శానిటేషన్ చూడాలని, మిషన్ భగీరథ అధికారులు తాగునీరు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ ప్రథమ చికిత్స సౌకర్యాలతో ఏఎన్ఎం లను ఏర్పాటు చేయాలని, పరీక్షలు జరిగే రోజున చుట్టుపక్కల ఉండే జిరాక్స్ కేంద్రాలు అన్ని మూసివేయాలని, పరీక్షలు జరిగే రోజున మధ్యాహ్నం 1 గంట వరకు జిరాక్స్ కేంద్రాలను తెరవవద్దని ఆయన కోరారు. ఆయా శాఖల అధికారులు పరీక్ష కేంద్రాలను ముందే సందర్శించి అవసరమైన ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి... సీఎస్ రామకృష్ణ రావు

**ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ**

**ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**

**ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**





ఖమ్మం:లోకల్ గైడ్ :ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని సి.ఎస్. కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ, పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా బందోబస్తు తో పటిష్టంగా చేపట్టాలన్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షకు గంట ముందు వాష్ రూం లు సానిటేషన్ చేపట్టి, క్షున్నంగా తనిఖీలు చేసి, ఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరా ఉండాలని, అంతరాయంలేని విద్యుత్ అందించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, టిజి ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు మునవర్ అలీ, గురులింగం, సంపత్ కుమార్, రామ్ దుర్గారెడ్డి, నర్సింహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# నేటి నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 45 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు.

ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ,జనరల్, ఒకేషనల్ పరీక్షలకు జిల్లా నుండి హాజరుకానున్న 27018 మంది విద్యార్థులు

. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 24. (లోకల్ గైడ్). బుధవారం నుండి మార్చి 18 వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాణా, ఇంటర్ విద్య శాఖ కమిషనర్ కృష్ణాదిత్యలతో కలిసి హైదరాబాద్ నుండి ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షల ఏర్పాట్లపై మాట్లాడుతూ బుధవారం నుండి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు 45 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం, జనరల్ ,ఒకేషనల్ విద్యార్థులు కలుపుకొని 27018 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకుగాను ఆర్ సంబంధిత అధికారులతో ఇది వరకే సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని , ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపు ఇచ్చిందని, 5 నిమిషాల తర్వాత ప్రధాన గేట్లు మూసి వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా అన్ని పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ తో పాటు, తాగునీరు, నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదని, పరీక్ష విధులు నిర్వహించే వారికి గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందని ,పరీక్షల సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ తో పాటు, సిట్టింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల సందర్భంగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని, పరీక్షలకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ 9848309004 కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఆయా శాఖల అధికారులు ప్రత్యేకించి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, మెడికల్ అండ్ హెల్త్ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రం పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ చట్టం అమలు చేయాలని, పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రం చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలన్నీ మూసివేయాలని ఆయన ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు 45 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 45 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు, అలాగే వచ్చే నెల 14 నుండి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పారదర్శకంగా,సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, డిఈఓ బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు, ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.






## సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజను మర్యాదపూర్వకంగా కలిసిన

-శేరిలింగంపల్లి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు..సునీత ప్రభాకర్ రెడ్డి





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి (సిఎంసి) సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి పరిధిలోని పలు అభివృద్ధి అంశాలపై కమిషనర్తో చర్చించారు. ముఖ్యంగా కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల సమస్యలు తదితర అంశాలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న శేరిలింగంపల్లి ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు అవసరమని సునీత ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ కౌన్సిలర్గా ప్రజల సమస్యలను సమీపంగా తెలుసుకున్నానని, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల సమన్వయం అవసరమని ఆమె అన్నారు. ప్రజలకు సకాలంలో సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ పనులను ప్రాధాన్యతగా చేపట్టాలని సూచించారు. కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..పౌర సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు. నగరా భివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించా ల్సిన అవసరం ఉందన్నారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. శేరిలింగంపల్లి అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శ్రీజన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మీ ఆలోచనే మీకు పెట్టుబడి, గీతంలో జె.శ్రీనివాసరావు స్పష్టం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): వజ్ర ఆటోమేషన్ పూర్వ సీఈవో జె. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సృజనాత్మక ఆలోచనలే నేటి ప్రపంచంలో అసలు పెట్టుబడిగా మేధో మూలధనంగా మారాయని పేర్కొన్నారు. గీతం (డిమాండ్ టు బీ యూనివర్సిటీ) స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎలక్ట్రానిక్స్ ప్యాకేజింగ్లో అధునాతన ధోరణులు' ముఖాముఖిలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆరెంజ్ ఎకానమీ భావనను వివరిస్తూ, వయస్సు లేదా అనుభవం కంటే ఆలోచనలను ఫలితాలుగా మలచే సామర్థ్యమే ముఖ్యమని అన్నారు. విద్యా ప్రాంగణాల నుంచే ఎక్కువ స్టార్టప్లు ఉద్భవిస్తున్నాయని, జట్టు కృషి, సహకారం అవసరమని సూచించారు. వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్డ్ లెర్నింగ్ (ఎన్ పి టి ఈ ఎల్) వంటి వేదికలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రొఫెసర్ సీహెచ్. సుమంత్ కుమార్, డాక్టర్ ఎన్. శ్యామ్ సుందర్ సాగర్ కన్వీనర్లుగా వ్యవహరించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేసిన సంపత్

లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి :అత్యవసరంగా కామారెడ్డి లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రామమ్మ అనే మహిళ కు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా బి పాజిటివ్ గ్రూప్ గల రక్తం అవసరం ఉండగా ఒక్క ఫోన్ కాల్ తో రక్తదానానికి ముందుకు వచ్చిన మన కామారెడ్డికి చెందిన సంపత్ హుటాహుటిన వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అత్యవసరంగా రక్తదానం చేసిన రక్తదాతకు కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు,బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు

# చేనేత రుణమాఫీ హామీ అమలు చేయాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 24 (లోకల్ గైడ్).చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తానని స్వయంగా ప్రకటించి 20 నెలలు గడిచిన పూర్తిగా చేనేత కార్మికుల రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నవంబర్ లో రాష్ట్ర కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా చేసిన సందర్భంలో వారం రోజుల్లో మాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ రుణమాఫీ జరగలేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల కోసం పట్టణ ప్రాంతాల్లో కొంతమందికి నామమాత్రంగా మాఫీ చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. నేతన్న పొదుపు పథకం ద్వారా చేనేత కార్మికులు చేసుకున్న పొదుపుకు రెండింతలు ప్రభుత్వం ఖాతాలో జమ చేయాల్సి ఉన్న సంవత్సరం గడిచిన నిధులు విడుదల చేసి కార్మికుల ఖాతాలలో నేటికి జమ చేయలేదని అన్నారు. జియో టాక్ ఉన్న చేనేత కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలని మరణించిన చేనేత కార్మికులకు ఇస్తున్న నేతన్న భీమా పెండింగ్ లో ఉన్న అన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు ఐదు లక్షల వరకు ఆరోగ్య భీమా సదుపాయం కల్పించాలని చేనేత వస్త్రాలకు డూప్లికేట్ ప్రింటింగ్ వస్త్రాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అవసరాలకు చేనేత బట్టలను కొనుగోలు చేయాలని రేషన్ షాపుల ద్వారా చేనేత చీర, దోతి అందించాలని, పెట్టుబడి సహాయం కింద జీరో వడ్డీతో కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పవర్లూమ్ కార్మికుల పొదుపు పథకం నిలిపివేసి 9 నెలలు గడిచిందని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. చేనేత పవర్ లూమ్ కార్మికుల సమస్యలు పరిష్కరించని యెడల త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ పవర్లు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంజి నాగరాజు, దండెంపల్లి సత్తయ్య చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు వెంకన్న పట్టణ అధ్యక్షులు వాలుగొండ మధు, జిల్లా నాయకులు ఏలే శ్రీనివాస్ లక్ష్మీనారాయణ వాలిగొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుడిసెలు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా ?



( ఖమ్మం: లోకల్ గైడ్) నగర శివారులోని భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చి వేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు.అక్కడ నివాసముంటున్న సుమారు 600 పేద కుటుంబాల పై వందలాది మంది పోలీసులు, పదుల సంఖ్యలో జేసీబీలు, ట్రాక్టర్లతో తెల్లవారు జామునే దాడి చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని ప్రగల్భాలు పలికే కాంగ్రెస్ నేతలు.. పేదల ఇల్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా.. సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదల పై ప్రభుత్వం దుర్మార్గంగా విరుచుకుపడటం ద్వారా కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. గుడిసెల తొలగింపును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, బాధితులకు అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదప్రజల పై నిజంగా సానుభూతి ఉంటే తక్షణమే అక్కడ అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.

# పసిపాపపై దాడిని ఖండించిన బీసీ రాష్ట్ర అధ్యక్షుడు..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర మల్లన్న స్వామి దర్శనానికి వచ్చిన విలుకేశ్వరం చాకలి చంద్రకళ, ఆమె కుమారుడు గణేష్, కోడలు మాణిక్యమ్మ ఇద్దరు నెలల పసిపాపతో కలిసి ఆలయానికి వెళ్లిన సందర్భంగా అగ్రవర్ణాల వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటనను బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. భక్తులపై మాత్రమే కాకుండా పసిపాపపై కూడా దాడి చేయడం అత్యంత దుర్మార్గమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తరాలు మారినా అగ్రకులాల దురహంకారం తగ్గలేదని, కుల వివక్ష పరాకాష్టకు చేరిందని అన్నారు. ఇలాంటి విజ్ఞతలేని చర్యలకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలపై జరుగుతున్న దాడులను ఇకపై ఉపేక్షించబోమని, చట్టాలు అమలులో నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చుతుందని బేరి రామచందర్ యాదవ్ హెచ్చరించారు.

# వైభవంగా రాఘవేంద్ర స్వామి జయంతి ఉత్సవాలు

## " స్వామి నామస్మరణ చేస్తే కష్టాలు తొలుగుతాయి



నారాయణపేట ఫిబ్రవరి 24:లోకల్ గైడ్: కలియుగంలో రాఘవేంద్ర స్వామి నామస్మరణలతో కోరిన కోర్కెలు తీరడంతో పాటు కష్టాలు తోలుగుతాయని విద్వాన్ అనిల్ దేశాయ్ జ్యోషి రఘుప్రేమ్ చారిలు అన్నారు మంగళ వారం నారాయణపేట రాఘు వేంద్ర స్వామి దేవాలయంలో స్వామి వారి 431జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈసందర్భంగా విశేషా పంచామృతాభిషేకం పుష్పార్చన హరిదాసుల సంకీర్తనలతో పల్లకి సేవా మహా రథోత్సవం కన్నుల పండువ గా నిర్వహించారు ఈసందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ రాఘవేంద్ర స్వామి పేట పుడమిలో వెలసి నిత్య పూజ లందుకోవడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహ స్వామి రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# ఖమ్మం భూదాన్ భూముల్లో పేదల గుడిసెల కూల్చివేత కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..



ఖమ్మం: లోకల్ గైడ్:ఖమ్మం కలెక్టరేట్ పరిధిలోని వెలుగుమట్లలో ఉన్న 60 ఎకరాల భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివసిస్తున్న సుమారు 600 పేద కుటుంబాలపై వేలాది మంది పోలీసులతో దాడి చేసి, జేసీబీల సహాయంతో గుడిసెలను కూల్చివేయడం అమానుషం, క్రూరం, ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచే చర్య అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పదేళ్లుగా అక్కడే నివసిస్తూ తమకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ఈ విధంగా ప్రతాపం చూపించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. హైకోర్టు స్టే పేరుతో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకు స్వయంగా మంత్రి రంగంలోకి దిగి పోలీస్ బలగాలను దుర్వినియోగం చేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.భూదాన్ భూములపై ఎప్పటినుంచో కన్నేసిన జిల్లా మంత్రి సన్నిహితులు వాటిని ఆక్రమించుకునేందుకు తెల్లవారుజామునే భారీ పోలీస్ బలగాలతో పేదల ఇళ్లను ఖాళీ చేయించడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ఇళ్లు కూల్చివేసి నిరాశ్రయులను రోడ్డుపైకి నెట్టివేయడం మానవత్వాన్ని మరిచిన చర్యగా వారు అభివర్ణించారు.బీఆర్ఎస్ పార్టీ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నదని స్పష్టం చేస్తూ, మాజీ శాసనసభ్యుడిగా, మాజీ జిల్లా మంత్రిగా ప్రజల తరపున అండగా తాను నిలుస్తూ న్యాయపరంగా మరియు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అధికారం ఉందని పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని విర్రవీగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో తగిన గుణపాఠం చెప్పక మానరని స్పష్టం చేశారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేసి, అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి

విద్వేషాలు రెచ్చగొట్టే మతోన్మాదులకు పసిబిడ్డ హత్య కనపడట్లేదా?. నల్గొండ సుభాష్ విగ్రహం వద్ద వద్ద కేవిపిఎస్, వృత్తి సంఘాల నిరసన.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 24. (లోకల్ గైడ్ ) నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆగ్రామ అగ్రకుల పెత్తందారులను కఠినంగా శిక్షించాలని, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద కేవిపిఎస్ వృత్తిదారుల సంఘంఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, పోలీసుల నిర్లక్ష్య వైఖరి నశించాలి అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతో పాటు అత్యాన్నరం కింద కేసు నమోదు చేసి చర్చ చేయాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో కుల వివక్ష అగ్రకుల దురహంకారానికి రెండు నెలల పసిబిడ్డ హత్యగావించబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మెర గ్రామములో మల్లయ్య జాతరలో అట్టడుగు తరగతులకు ప్రవేశాన్ని అడ్డుకొని వివక్ష పాటించడమే కాకుండా మహిళలని చూడకుండా నానా బూతులు తిట్టి అవమానించారని చెప్పారు. ఇదేమిటని సోషల్ మీడియాలో ప్రశ్నించిన గణేష్ అనే రజక యువకుడిని మూడున్నర గంటల పాటు ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు ఒక గదిలో నిర్బంధించి చితకబాదారని చెప్పారు తన భర్తను కొట్టొద్దని కాళ్ళ మీద పడి మౌనిక బతిమిలాడి వేడుకున్న కాళ్లతో తన్నారే కానీ కనీసం కనికరించలేదని చెప్పారు.8 మంది అగ్రకుల దురహంకారులు కాళ్లతో తొక్కి పసిబిడ్డను పొట్టన పెట్టుకున్నారని అత్యంత అమానవీయ క్రూరమైన చర్యకు పాల్పడ్డారని చెప్పారు. ఈ ఘటనపై పోలీసుల ప్రేక్షక పాత్ర హంతకులను రక్షించే విధంగా ఉందన్నారు బాధితులకు చట్టబద్ధంగా న్యాయం చేయాల్సిన పోలీసులు బాధితుల పైన అక్రమ కేసులు పెట్టారని నిందితులు ఎనిమిది మంది కాగా కేవలం నలుగురిని మాత్రమే అరెస్ట్ చేశారని మొత్తం హంతకులందరిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేశారు హత్య జరిగితే అటెమ్ టు మర్డర్ కేసు పెట్టడం అన్యాయమైన చర్య అన్నారు పసిబిడ్డ హత్య జరిగింది కాబట్టి హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలని 103 సెక్షన్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద ఘటన జరిగితే జిల్లా కలెక్టర్ ఎస్పీ ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం ఆ గ్రామాన్ని సందర్శించాలని ఉన్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లకు హంతకులైన శ్రీనివాస్ రెడ్డి మరికొందరు దగ్గర బంధువులు కావడం వల్ల పోలీసులు కేసును నిర్లక్ష్యం చేయడం జరుగుతుందన్నారు.ఎంపీ మల్లు రవి ఈ ఘటనపై ఆ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించడం లేదని విమర్శించారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో కోవాబన్ అమ్ముకునే అమాయక పేదవాడి పై మత విద్వేషం చిమ్మిన మతోన్మాదులు పసిబిడ్డ హత్య వారి కంటికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు మత కొట్లాటలు పెట్టడం తప్ప మానవీయతను గుర్తించలేరని విమర్శించారు అగ్రకుల హిందువులు నిమ్న కుల హిందువులను చంపితే ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాదుల విధానం చంపిన హంతకుల పక్షమేనని వారి చర్య రుజువు చేసిందన్నారు. సీఎం స్వంత జిల్లాలో ఈ దారుణం జరిగితే సీఎం ఎందుకు స్పందించడం లేదని విమర్శించారు తక్షణమే హంతకులందరిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఎం ట్రస్ట్ భవన్ కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్ రమేష్ నాగయ్య రవి ఆంజనేయులు సాయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి.

బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్ డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఫిబ్రవరి 24. (లోకల్ గైడ్)అగ్రకుల దురహంకారంతో బీసీ కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి పసికందు మరణానికి కారణమైన వాళ్లపై హత్యకేసు నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ ఆరు రోజుల క్రితం టికెట్ లేకుండా కుమ్మెర గ్రామంలోని మల్లన్న గుడిలోకి ప్రవేశించిన కారణంగా చాకలి కులస్తులైన గణేష్ చంద్రకళ మౌనికలపై ఆ గ్రామ సర్పంచ్ తుకారం రెడ్డి మరియు సతీష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డిలు ఇంకా కొంతమంది రాయలేని భాషలో దురహంకారంతో అతి కిరాతకంగా భయంకరంగా వారిపై దాడి చేసి మరియు రెండు నెలల పసి పాప ప్రాణాలు బలిగొన్న హంతకులను కఠినంగా శిక్షించి తక్షణమే బాధిత కుటుంబానికి భద్రత కల్పించి ప్రభుత్వ పరంగా యాభై లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, నల్గొండ పట్టణ అధ్యక్షుడు విశ్వనాధుల శివకుమార్, నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, కొడదల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు క్రీడలలో కీర్తి

-తెలంగాణ పోలీస్ గేమ్స్‌లో పీసీ రాథోడ్ రవీందర్ ప్రతిభ

-అభినందించిన మియాపూర్ సిఐ




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పీసీ రాథోడ్ రవీందర్ (పీసీ నెంబర్ 12844) తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో విశిష్ట ప్రతిభ కనబరిచి శాఖకు గర్వకారణంగా నిలిచారు. 4వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ను సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రీడలలో రాథోడ్ రవీందర్ మొత్తం ఒక స్వర్ణ పతకం, మూడు కాంస్య పతకాలు సాధించారు. పతకాల వివరాలు ఇలా ఉన్నాయి. స్వర్ణ పతకం- పెంచక్ సిలాట్ (కాటాస్), కాంస్య పతకం-తైక్వాండో, కాంస్య పతకం-కరాటే, కాంస్య పతకం-పెంచక్ సిలాట్ (టైటిల్ ఈవెంట్) అనేక విభాగాలలో ప్రతిభ చాటడం ద్వారా మియాపూర్ పోలీస్ స్టేషన్ పేరు రాష్ట్ర స్థాయిలో నిలిపారు. శారీరక దృఢత్వం, క్రమశిక్షణతో పాటు క్రీడాస్ఫూర్తిని చాటుతూ ఇతర సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా మియాపూర్ ఇన్‌స్పెక్టర్ రాథోడ్ రవీందర్‌ను అభినందించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే అన్ని సిబ్బంది క్రీడలలో చురుకుగా పాల్గొని శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

# ఘనంగా ప్రారంభమైన ఊర లక్ష్మమ్మ జాతర ఉత్సవాలు



నారాయణపేట ఫిబ్రవరి 24లోకల్ గైడ్:నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో మంగళవారం ఊర లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్టా జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి.ఈ సందర్భంగా సాయంత్రం అమ్మవారి విగ్రహ ఊరేగింపు నిర్వహించారు.ఈ ఊరేగింపులో గ్రామానికి చెందిన వందలాది మంది ఆడపడుచులు హారతులతో పాల్గొని అమ్మవారి విగ్రహాన్ని ఆలయానికి చేర్చారు.ప్రత్యేక పూజలునిర్వహించారు.రాత్రి జలాదివాసం,బుధవారం అమ్మవారి దాన్యాదివాసం నిర్వహిస్తారు.గురువారం అమ్మవారి ప్రాణ ప్రతిష్ఠ నిర్వహిస్తారు.అందుకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు.

# నిందితులను అరెస్టు చేయకుంటే ఆందోళన ఉధృతం

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం పై రోడ్డెక్కిన ప్రజా సంఘాలు

మోమిన్ పేట్ లో భారీ ర్యాలీ, మానవహారం

అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం



లోకల్ గైడ్, తెలంగాణ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మోమినిపేట్ మండల పరిధిలోని అమ్రాది కాలనిలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. మోమిన్ పేట్ మండలం, అమ్రాది కలాన్ గ్రామంలో గత శనివారం అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహంపై కొందరు దుండగులు దాడి చేసి ధ్వంసం చేసిన ఘటన విధితమే. మూడు రోజులు గడుస్తున్నా ఇంకా నిందితులను గుర్తించడంలో పోలీసులు వహిస్తున్న నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం మోమిన్ పేట్



మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర నాయకులు నడిమిదొడ్డి శ్రీనివాస్, బుద్ధ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు బేగరి నర్సింలు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం అంటే రాజ్యాంగం పైన దాడి చేయడమే అవుతుందన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలపై గౌరవం లేని వ్యక్తులే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడతారని తెలిపారు. ప్రపంచవ్యాప్తమైన అంబేద్కర్ భావజాలాన్ని ఇలాంటి చిల్లర చేష్టల ద్వారా నిలువరించలేరని స్పష్టం చేశారు. ఈ దేశంలో నూటికి 85 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, అగ్రకుల మహిళలకు అంబేద్కర్ నిలువెత్తు జీవితం అన్నారు. ఈ వర్గాల సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిన అంబేద్కర్ విగ్రహాన్ని చూసి మనువాదులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ ఆలోచనను ఆపడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. రానున్న కాలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఏకమై వారి జీవితాలను నిలబెడుతున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం సమిష్టి ఉద్యమాలు చేస్తారని తెలిపారు. సమ సమాజం వల్లనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్న అంబేద్కర్ భావజాలాన్ని సహించలేని ఉన్మాద శక్తులు ఈ సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. కానీ భారతదేశ బహుజనుల ముందు ఇవి ఏమాత్రం సాగవని హెచ్చరించారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ఈ విషయంలో నిందితులను గుర్తించకపోవడం పోలీసుల నిర్లక్ష్యమేనని అన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి 24 గంటలలో అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దీనిని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్రాది కలాన్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎవాన్, ఆనందం, అమోస్, మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జాగ్రత్తగా విద్య విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించండి- నాణ్యమైన డేటాను రాష్ట్రానికి అందించండి-

జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని



ఖమ్మం: లోకల్ గైడ్: తెలంగాణ రాష్ట్ర విద్యా శిక్షణపరిశోధనా మండలి రాష్ట్రవ్యాప్తంగా ఫౌండేషనల్లిటరసీ మరియు న్యూమరసిపై 33 జిల్లాలలో ఒక శాంపుల్ సర్వేను రెండవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నిర్వహిస్తున్నది. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలో గౌరవ కలెక్టర్ గారి ఆదేశాల మేరకు 1 నుండి 5వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించాలని కలెక్టర్ గారు ఆదేశించారు. దీనికిగాను ఏడు మంది రిసోర్స్ పర్సన్ లు హైదరాబాదులో శిక్షణ పొందారు వారు 23 మరియు 24 తేదీలలో జిల్లా విద్యా శిక్షణ సంస్థలో ఎంపిక చేసిన 194 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోర్సు డైరెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని మాట్లాడుతూ విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, విద్యార్థులతో వారి స్థాయిలోనే మాట్లాడుతూ అత్యంత జాగ్రత్తగా టాస్క్ షీట్లను చూపిస్తూ ఎప్పటికప్పుడు వచ్చేటువంటి ట్యాంజేరిన్ అనే యాప్ లో నమోదు చేయాలని తద్వారా జిల్లా మరియు రాష్ట్రానికి నాణ్యమైన డేటా అందుతుంది అని పేర్కొన్నారు ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి నిహిత్ రిసోర్స్ పర్సన లుఉ చెందిన బిఈడి విద్యార్థులు పాల్గొన్నారు

## ఉద్యోగ పెన్షనర్ లకు ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### టీఎన్జీవో యూనియన్



నల్గొండ జిల్లా నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 24. (లోకల్ గైడ్).నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , మంత్రివర్గము రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కొరకు అమలు చేయనున్న ఉద్యోగుల ఆరోగ్య పథకం చేపట్టడం , ఉద్యోగులకు కోటి బీమా సదుపాయం కల్పించడం లాంటి, వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల జీతాలను 010 పద్దు ద్వారా చెల్లిస్తూ ప్రత్యేక డైరెక్టరేట్ ను మంజూరు చేయడం లాంటి ఉద్యోగ అనుకూల విధానాలను ప్రవేశ పెట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు& ఉద్యోగ జేఏసీ చైర్మన్ నాగిళ్ల మురళి టిఎన్జీవో జిల్లా కార్యదర్శి జె శేఖర్ రెడ్డి లు, అసోసియేట్ అధ్యక్షులు డి ఐ రాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహ చారి జిల్లా కార్యవర్గ సభ్యులు, యూనిట్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.. ఉద్యోగ వర్గానికి ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం కోసం తీసుకున్న నిర్ణయం వలన దీర్ఘకాలంగా ఆరోగ్యపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ సరైన వైద్యసేవలు అందక భారంగా మారిన వైద్య ఖర్చుల ను తొలగిస్తూ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగుల కొరకు ఆరోగ్య పథకాన్ని చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా హర్షాతి రేఖలు వ్యక్తం చేస్తూనే, ఇంకా రాబోయే రోజుల్లో 51% ఫిట్మెంట్ తో 1.7.2023 నుండి అమలు అయ్యేలా పిఆర్సి, పెండింగ్ డి ఏ ల మంజూరు, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లుల బకాయిలు జమ లాంటి సమస్యలను ప్రభుత్వం పరిస్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా టీఎన్జీవో సంఘం పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ జేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్న జిల్లా మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాం

## తాతా మధు అక్రమ అరెస్టును ఖండించిన మధిర బి ఆర్ ఎస్ పార్టీ..



మధిర, ఫిబ్రవరి 24 (లోకల్ గైడ్):ఖమ్మం నగర శివారులో ఈరోజు ఉదయం కొన్ని వేల మంది పోలీసులతో వెలుగుమట్ల వినోబా నగర్ భూదాన్ భూముల్లో ఉన్నటువంటి పేదల ఇండ్లను తొలగించెందుకు ప్రభుత్వం తీసుకున్న అక్రమ చర్యలను వెంటనే నిలుపుదల చేయాలని ఇండ్ల కూల్చివేతలను అడ్డుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు అక్రమ అరెస్టును ఖండిస్తూ మధిర టౌన్ మరియు రూరల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.వెంటనే తాత మధు ని విడుదల చేయాలని,పేదల ఇండ్ల కూల్చివేతలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ టౌన్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొగ్గుల భాస్కర్ రెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్, మహాదేవపురం సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు,పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు,బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్,కొఠారి రాఘవరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు,కోన నరేందర్,అబ్బూరి రామన్, వంగవీడు మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి, 17వ వార్డు బిఆర్ఎస్ నాయకులు అంగడాల పార్వతి, గోపి,తదితరులు, పాల్గొన్నారు...

## పల్లె ప్రగతిలో సర్పంచులు పాత్ర కీలకం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### స్వర్ణ భారత్ ట్రస్టులో నిర్వహిస్తున్న నూతన సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే




( లోకల్ గైడ్ షాద్ నగర్)ముచ్చింతల్ గ్రామ పరిధిలో ఉన్న స్వర్ణ భారత్ ట్రస్టులో నిర్వహిస్తున్న నూతనంగా ఎన్నికైన రంగారెడ్డి జిల్లా సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ... గ్రామాల్లో అభివృద్ధి, సహృద్భావ వాతావరం సాధించడం లో సర్పంచుల పాత్ర కీలకం అని అన్నారు.ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామస్తులకు సేవ చేస్తే మంచి పేరు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్,డివిజనల్ పంచాయతీ అధికారి సాధన,మండల పంచాయతీ అధికారులు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు..

## బాధితులపై కేసులు రాజ్యాంగ విరుద్ధం.

గుడి బడి ప్రాంతాలలో కులవివక్ష అంతమొందించాలి    బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావ్




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా :.నాగర్ కర్నూల్....... కుమ్మెర గ్రామంలో జరిగిన సంఘటనలో బాధితులపైనే పోలీసులు కేసులు నమోదు చేయడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని వైఫల్యాలను కట్టిపెట్టి న్యాయ విచారణ చేపట్టి దోషులను శిక్షించి బాధితులకు అండగా నిలవకపోతే శాసనసభలో తమ పార్టీ ఎమ్మెల్యేలు గళం విప్పుతారని బహిరంగ ప్రాంతాలలో కూడా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రామ్ చంద్రరావు అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలో పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కుమ్మెర సంఘటన నిరసిస్తూ నిర్వహించిన నిరసన కార్యక్రమాలకు నాయకులు కార్యకర్తలతో కలిసి తరలి వెళ్లి బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు అనంతరం ఆయన మాట్లాడారు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ మానవత్వంతో నిర్వహించే పోరాటాలకు బిజెపి అండగా నిలుస్తుందని రెండు నెలల పాప మృతి చెందడం దారుణమని అన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించి దోషులను శిక్షించాలని అన్నారు ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని ఇలాంటి సంఘటన జరిగిన పాలకులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు ముఖ్యమంత్రి వద్దనే రక్షణ శాఖ ఉన్న దోషులను శిక్షించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర0 గౌడ్ కట్టా సుధాకర్ రెడ్డి ఆనంద్ గౌడ్ భరత్ ప్రసాద్ సుజాత చంద్రకళ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారి తల్లిదండ్రులకు న్యాయం జరగాలి.. బీసీ జనసేన

### బీసీ జనసేన ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ లో ధర్నా కార్యక్రమం

### ధర్నా కార్యక్రమంలో షాద్ నగర్ జాతీయ బీసీ జనసేన



( లోకల్ గైడ్ షాద్ నగర్)నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో అగ్రవర్ణాల దాడికి బలైపోయి ఒక చిన్నారి జీవితం విషాదాంతంగా ముగియడం అందరికీ తెలిసిన విషయమే. చిన్నారి మృతికి నిరసనగా ఇప్పటికే పలు సంఘాలు ధర్నా కార్యక్రమాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించి చిన్నారి మృతికి కారణమైన వారిని శిక్షించాలని, చిన్నారి తల్లిదండ్రులకు న్యాయం జరగాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్న విషయం మనకు అందరికీ విధితమే. కుమ్మెర జాతరలో చిన్నారి మృతికి నిరసనగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమం బీసీ జాతీయ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ రాగ్యా ఆధ్వర్యంలో ఆర్. కృష్ణయ్య మరియు జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేష్ ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి స్రవంతి రాజ్,నియోజకవర్గం అధ్యక్షురాలు జక్కుల జలజ, రాజేందర్తదితరులు పాల్గొని నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలుగా పుట్టడం మా తప్పా అంటూ ప్రశ్నిస్తూ, ఈ కుల దురహంకారం నశించాలని చిన్నారి హత్యకు కారణమైన నిందితులను వెంటనే పట్టుకుని శిక్షించాలని, చిన్నారి తల్లిదండ్రులకు న్యాయం జరగాలని వారు ప్రభుత్వాన్ని పోలీసులను కోరారు.

## 48 వ డివిజన్ దానవాయిగూడెం పార్క్ ఏరియా వాసులను




ఖమ్మం: లోకల్ గైడ్: దుమ్ము, దూళి నుండి కాపాడండి రోడ్ల మరమత్తులు చేయించండి రాస్తారోకో ఖమ్మం ఫిబ్రవరి,24,2026:- స్థానిక 48వ డివిజన్ దాణాయగూడెం పార్క్ వెళ్లే రూట్లో రోడ్లు అద్వానంగా ఉన్నాయని గుంతలు గుంతలు ఉన్నాయని అందులో దుమ్ముదులి బాగా వస్తుందని దీని సందర్భంగా అక్కడున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని కొత్త జబ్బులు వస్తున్నాయని ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు తెలియజేసినారు మంగళవారం 11 గంటలకు దానవాయిగూడెం వెళ్లే దగ్గర రోడ్డుపై అర్ధగంట సేపు రాస్తారోకో చేశారు దీనిపై వెంటనే మంత్రి చర్య తీసుకొని మరమ్మత్తులు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, శాభాసు రమణ, గా కృష్ణవంగల వెంకట్ నరసింహ రావు తీషి బాబు రాము తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహినకు జిల్లా విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమావేశము



సిద్దిపేట జిల్లా(లోకల్ గైడ్ తెలంగాణ) జిల్లాలో పదవ తరగతి పరీక్షలు అత్యంత పారదర్శకంగా పగడ్బందిగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు - 2026 నిర్వహణ గురించి చీఫ్ సూపరిడెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో మార్చి 14 వ తేదీ నుండి ఏప్రిల్ 16 వ తేదీ వరకు 82 సెంటర్ లో పదవ తరగతి పరీక్షల నిర్వహిస్తున్నట్లు జిల్లాలో మొత్తం 15358 విద్యార్థులు అందులో బాలురు 7700, బాలికలు 7637, తో పాటు ప్రవేట్ విద్యార్థులు 21 పరీక్ష రాయనున్నారు. నిర్వహణ కోసం చీఫ్ సూపరిడెంట్ 82, డిపార్ట్మెంట్ ఆఫీసర్ లు 82, కస్టోడియన్స్ ఆఫీసర్ లు 9 నియమించినట్లు తెలిపారు. 82 కేంద్రాల్లో వాష్ రూమ్స్ క్లీనింగ్, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం, సెంటర్ లో ఏఎన్ఎం మెడికల్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చీఫ్ సూపరిడెంట్లు మీరు విధులు నిర్వహించే సెంటర్ లో అన్ని వసతులు ఉన్నాయని చెక్ చేసుకోవాలని సీసీ కెమెరాలు తప్పనిసరి, అన్ని గదుల్లో వెలుతురు వచ్చేలా ట్యూబ్ లైట్లు ఆమర్చుకోవాలని, పర్నిచర్ కొరత లేకుండా చూసుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో నుండి సెంటర్ వచ్చేందుకు బస్సు సౌకర్యం కల్పించి పరీక్ష సమయానికి గంట ముందే సెంటర్ కి చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.ఏ సెంటర్ లో సైతం మాల్ ప్రాక్టీస్ జరగకుండా పగడ్బందిగా ఏర్పాట్లు చెయ్యాలని తెలిపారు. సెంటర్ పరీక్ష నిర్వహించే పూర్తి బాధ్యత చీఫ్ సూపరిడెంట్ మాత్రమే అని పరీక్ష నిర్వహించే ఇన్విజిలేటర్ కు శిక్షణ అందించాలని తెలిపారు.జిల్లాలో పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుండి సెంటర్ లకు, పరీక్ష పూర్తయ్యాక పేపర్ లను పోలీస్ అధికారుల సమక్షం లో ఎస్కార్ట్ సహాయంతో తీసుకెళ్లాలని తెలిపారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు - 2026 బోర్డ్ ప్రతి రూమ్ లో పరీక్ష రాసే విద్యార్థులు కు సమయం తెలపాలని సెంటర్ కి పరీక్ష సమయానికి కంటే 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు మినహాయింపు కల్పించినట్లు తెలిపారు.అందరూ అధికారులు సమన్వయంతో పనిచేసి విధులు ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో విజయ వంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రతి పరీక్ష కి నిర్వహణ 3, 4 రోజుల గ్యాబ్ ఉన్నందున చదువుకోడానికి స్కూల్ కి వచ్చే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.ఫ్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ప్రక్రియ సైతం వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. పిఎం- శ్రీ లో ఎంపిక చేసిన పాఠశాలలో మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశీస్సులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే షాద్ నగర్ నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని, మీ మంచి భవిష్యత్తుకి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి24(లోకల్ గైడ్ న్యూస్):ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో(హన్మకొండ 52, వరంగల్ 24, జనగామ 16) నేటి నుండి 18-03-2026 వరకు, ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని సీపీ తెలిపారు. 1). పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. 2). సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం. 3). పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని సీపీ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని సీపీ హెచ్చరించారు.

## పూజలు,యంత్రాలతో బంగారం కాజే చేస్తున్న నకిలీ బాబాను అరెస్టు

### నకిలీ వైద్యులు బాబాలను నమ్మి ప్రజలు మోసపోవద్దు



మిర్యాలగూడ ఫిబ్రవరి 24 (లోకల్ గైడ్, తెలంగాణ )అమాయకపు ప్రజలను ఆసరాగా తీసుకొని సులభంగా డబ్బు సంపాదించాలన్న దురుద్దేశంతో ఆరోగ్యం బాగు చేస్తాము, శని ఉందని యంత్రాలు,తంత్రాలతో పూజలు చేసి నయం చేస్తామని ప్రజలను నమ్మిస్తూ సొమ్ము చేసుకుంటున్న కేటుగాడిని మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం మంగళవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐ సోమ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ రాఘవేంద్ర కాలనీకి చెందిన హడావత్ శిరీష భర్త గోవిందుతో కలిసి తన ఇద్దరు మగ పిల్లలను నూతన్ కల్లలో ఉన్న వినోద్ దగ్గరికి తీసుకెళ్లి కాళ్లకు కడియాలు చేపించే వారిని, ఇదే అదునుగా తీసుకొన్న వినోద్ మిర్యాలగూడ కు వచ్చి కుటుంబ సభ్యులకు మాయమాటలు చెప్పి ప్రాణహాని ఉందని పూజలు చేయాలని చెప్తూ భయభ్రాంతులకు గురి చేశాడు, ఆయుష్షు పెరగాలంటే దేవతకు పూజలు చేయాలని5.7 తులాల బంగారాన్ని గుడ్డలో కట్టి 41 రోజులు పూజ చేస్తే ఆయుష్ పెరుగుతుందని చెప్పి పూజ చేస్తున్న సమయంలో కళ్ళు మూసుకోవాలని చెప్పి బంగారాన్ని అపహరించాడు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపట్టి నిందితుని పట్టుకొని రిమాండ్ కు తరలించారు. నిందితునిపై మేళ్లచెరువు నకిరేకల్ సూర్యాపేట నూతనకల్ ఇతర ప్రాంతాలలో కూడా మోసాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. డిఎస్పి ఆధ్వర్యంలో ఇట్టి కేసులు చేదించిన ఎస్సై రాంబాబు, ఎస్సై రమేష్ పోలీస్ సిబ్బందిని ఎస్పి అభినందించారు. నకిలీ వైద్యులు నకిలీ బాబాలను నమ్మి పట్టణ ప్రజలు మోసపోవద్దని హెచ్చరించారు.

## జనగామ పట్టణ కేంద్రంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



జనగామ టౌన్ ( లోకల్ గైడ్ ):-జనగామ భక్తబృందం ఆధ్వర్యంలో సుమారు 250 మంది భక్తులతో జనగామ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి 11 హనుమాన్ దేవాలయాలలో 11 మంగళవారాలు చొప్పున 11 సార్లు మొత్తం 11116 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేసి నేడు జనగామ పట్టణంలోని వెంకన్న కుంటలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఉద్యాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో నిర్వాహకులు మాదారపు కల్పన-సత్యనారాయణ మరియు పజ్జూరి శారద-లక్ష్మీనరసయ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 250 మంది భక్తులు హాజరై సామూహిక హనుమాన్



చాలీసా పారాయణం చేయడం జరిగింది. తదనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ అన్నప్రసాదం అందజేయడం జరిగింది. సనాతన ధర్మ పరిరక్షణ కోసం పట్టణంలోని మహిళలంతా ధార్మిక కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులు అందరికీ దన్యవాదాలు తెలియజేశారు.

## సమిష్టి కృషితోనే స్పోర్ట్స్ మీట్ విజయవంతం డాక్టర్ ఎం.రమేష్

### -క్రిడలలో రాణించాలి..ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18 నుంచి 21 వరకు నిర్వహించిన '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026' విజయవంతంగా ముగిసిన సందర్భంగా గచ్చిబౌలిలోని కమిషనరేట్ ఆడిటోరియంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం.రమేష్ పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. స్పోర్ట్స్ మీట్ విజయవంతం కావడంలో అన్ని విభాగాల సిబ్బంది సమిష్టిగా కృషి చేశారని సీపీ పేర్కొన్నారు. క్రీడలలో పాల్గొన్న సిబ్బంది గాయాలు లేకుండా సురక్షితంగా తమ యూనిట్లకు చేరుకోవడం ఆనందకరమన్నారు. ప్రతిభ గల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించి జాతీయ స్థాయి పోటీలలోను రాణించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. విధి నిర్వహణలో నైపుణ్యం పెంపొందించుకోవడంతో పాటు కుటుంబానికి సమయం కేటాయించాలని సూచించారు. నూతన సాంకేతిక నైపుణ్యాల అభ్యాసానికి శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, వినూత్న ఆలోచనలు ఉన్నవారు నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు. ఆర్థిక వ్యవహారాలలో అప్రమత్తంగా ఉండాలని, అధిక వడ్డీ ఆశతో మోసపోవద్దని హెచ్చరించారు. ఆన్లైన్ బెట్టింగ్లు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. సహచరులు అప్పుల బారిన పడకుండా తోటివారు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఏఆర్ హెడ్క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీ షమీర్, సీఎస్డబ్ల్యూ ఏడీసీపీ హనుమంతరావు తదితర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పదేళ్లలో చేసిందేమీ లేదు..
## అభివృద్ధి పనుల్లో శూన్యం-అసత్య ప్రచారాల్లో ప్రథమం..



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి24(లోకల్ గైడ్ న్యూస్):మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే నాయిని తీవ్ర విమర్శలు చేశారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం రోజుహనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.డబ్బు కోసం చేసే రాజకీయాలకే బీఆర్ఎస్ పరిమితమైందని అన్నారు.పదేళ్ల పాలనలో అభివృద్ధిని కుంటుపడేసి, ఇప్పుడు విమర్శలనే ఆయుధంగా చేసుకుని జిల్లాల్లో జెమిని సర్కస్ మాదిరిగా పర్యటనలు చేస్తున్నారని ఆయన అన్నారు. చేసిన పనులు లేకపోవడంతో రోజువారీ ఆరోపణలకే పరిమితమవుతున్నారని విమర్శించారు.మూడు రోజులుగా మల్టీస్పెషాలిటీ ఆస్పత్రికి సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం సమగ్రంగా ఆలోచిస్తోందని తెలిపారు. పదేళ్లలో చేయలేని వారు ఇప్పుడు పరిశీలన పేరుతో మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. దాదాపు పూర్తికావొచ్చిన దవాఖానను బయట నుంచే చూసి విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి ఆధునిక పరికరాలు విదేశాల నుంచి రానున్నందున కొంత జాప్యం సహజమని వివరించారు.వరంగల్ మాజీ నేతలకు ఎమ్మెల్యే సూటి ప్రశ్నలు సంధించారు ఉమ్మడి వరంగల్ జిల్లాను విభజించినప్పుడు కానీ, నిధుల కేటాయింపుల విషయంలో కానీ మీ నాయకులను ఎప్పుడైనా ప్రశ్నించారా? మీ కాలంలో జరిగిన అభివృద్ధి ఎంత, గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి ఎంత అనే అంశంపై చర్చకు సిద్ధమా?" అని సవాల్ విసిరారు.బినామీ పేర్లతో కోట్ల రూపాయలు కూడబెట్టిన నేతలు ఇప్పుడు పారదర్శకతపై మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. టెక్స్టైల్ పేరుతో అట్టహాసంగా ప్రకటించిన ప్రాజెక్టులు భూమి దశ దాటలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతోందని, రెండున్నరేళ్లలో తీసుకొచ్చిన పనులు ఎటువంటి అవకతవకలు లేకుండా సాగుతున్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లపై కమిషన్ల ఒత్తిడి లేదని స్పష్టం చేశారు. "సలహాలు ఉంటే ఇవ్వండి, ఎన్నికల వరకు రాజకీయాలు చేద్దాం. కానీ దాడుల రాజకీయాలను నేను ఎప్పుడూ ప్రోత్సహించలేదు" అని అన్నారు.పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను ఎన్నికల సమయంలో తప్పకుండా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోండి.మీ ఓటు హక్కు వినియోగించుకోలేని పక్షంలో గూండాలు రౌడీలు రాజ్యమేలుతారని.చదువుకున్న విజ్ఞవంతులుగా మీరు సరైన సమయంలో రానున్న ఎన్నికల్లో నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. ప్రజల తీర్పే తుది తీర్పు అని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు ,కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,జిల్లా ఆర్టిఏ మెంబెర్ పల్లకొండ సతీష్,ఆలయ కమిటీ డైరెక్టర్ సతీష్,బ్లాక్ అధ్యక్షులు బంక సంపత్,లక్ష్మారెడ్డి,నాయకులు నలుబోల సతీష్,సుగుణాకర్ రెడ్డి,తడుక సుమన్,పున్నం,నాగరాజు,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించకపోతే ప్రాణాలకే ముప్పు...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని,అదేవిధంగా కార్ల యజమానులు డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని ఏఎస్పి చిత్తరంజన్ కోరారు.సోమవారం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వాంకిడి మండల కేంద్రంలోని జైత్వాన్ బుద్ధ విహార్లో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశానికి ఏఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బెండార గ్రామానికి చెందిన నాగోషే పెంటు కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ద్విచక్ర వాహనదారులకు 25హెల్మెట్లు పంపిణీ చేశారు.అదేవిధంగా మృతుడి కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతు ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం ప్రమాదాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణనష్టం జరుగుతోందని పేర్కొన్నారు.ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి,రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తు తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.అదేవిధంగా రాష్ డ్రైవింగ్ చేయడం,మద్యం సేవించి వాహనాలు నడపడం,రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు.వాహనదారులు అందరు తమ వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వాంకిడి సిఐ సత్యనారాయణ,వాంకిడి ఎస్ఐ మహేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను
## తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిజేఎ) నాయకులు
## ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 24 ( లోకల్ ప్రతినిధి) హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిజేఎ) నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టిజేఎకు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయను శాలువాతో సత్కరించారు.యూనియన్ గుర్తింపు విషయంలో దత్తాత్రేయ చేసిన కృషి విశేషమని యూనియన్ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ నుంచి వచ్చిన ఎన్ యూజే (ఐ) సీనియర్ ప్రతినిధి అనిల్ గోయల్ రచించిన పుస్తకాన్ని దత్తాత్రేయకు అందజేశారు. అనంతరం రచయితకు దత్తాత్రేయ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజేఎ రాష్ట్ర అధ్యక్షులు రమణారావు, ప్రతినిధులు ఎం.ఆర్.మౌరీ, ఖలీల్ అహ్మద్, బిజిగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు ఉద్యమకారులు విజయం...



బెల్లంపల్లి లోకల్ గైడ్:ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు,పెన్షన్లు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు ఇవ్వడం గర్వనీయం అని మంచిర్యాల జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య సంతోషం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపిస్తు తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ నాయకులు కోట్లు ఆశ్రయించిందని,విచారణ జరిపి అర్హులైన తెలంగాణ ఉద్యమకారులకు 8వారాల్లోగా హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం తెలంగాణ ఉద్యమకారుల అందరి విజయమని ఆయన పేర్కొన్నారు.వచ్చే వారం రోజుల్లోనే మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ఏర్పాటు చేయనున్నామని ఉద్యమకారులు 7989662878 నంబర్ కు జిల్లాలోని ఉద్యమకారులు తమ తమ వివరాలను అందజేయాలని కోరారు.

## 16వ డివిజన్ పరిధిలోని
## జాన్ పాక లో పలు అభివృద్ధి పనులు పరిశీలన

కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్...వెల్లడి



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి(లోకల్ గైడ్ న్యూస్):గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని జాన్ పాక లో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్,వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులను శానిటేషన్, వాటర్ సప్లయ్ సమస్యలపై పర్యటించిన స్థానిక



కార్పొరేటర్ సుంకరి మనీషాశివకుమార్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జాన్ పాక ప్రాంతంలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ పనులు, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్ణీత గడువులోగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాన్ పాక బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## దివ్యాంగులకు లాప్ ట్యాప్ లు
## పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి24(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఐదుగురు దివ్యాంగులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ల్యాప్ ట్యాప్ లను మంగళవారం పంపిణీ చేశారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐదుగురు దివ్యాంగులకు ల్యాప్ ట్యాప్ లను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, సామాజిక వేత్త ఈ. వి. శ్రీనివాస్ రావు, ఎఫ్ ఆర్వో రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షార్ట్ సర్క్యూట్ బాధితులకు
## ఏలూరు బిషప్ జయరావు ఆర్థిక సాయం

షార్ట్ సర్క్యూట్ తో మండలం లోని రాళ్లకుంట విచారణ పరిధిలో ఉన్నా కోడిగూడెం గ్రామానికి చెందిన మానకొండ భూషణం,సావిత్రి నివాసం ఉంటున్న పెంకుటిల్లు ఉదయం కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇంట్లోని బట్టలు,సామాన్లు తదితర వస్తువులన్నీ కూడా పూర్తిగా కాలి బూడిదైపోయి చాలా ఆర్థిక నష్టం వాటిల్లిందని. గ్రామంలోని సంఘ పెద్దల ద్వారా విషయం తెలుకొన్న రాళ్లకుంట విచారణ గురువులు రెవ ఫాదర్ ఈ జీవరత్నం హుటా హుట్టిన గ్రామానికి చేరుకుని బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పి,ప్రార్థనచేసి వెంటనే ఫోటోస్ వీడియో లు ద్వారా జరిగిన విషయాలు ఏలూరు మాత్రసన పీఠాధిపతులు డాక్టర్ రెవ జయరావు పొలిమేర కి తెలియజేయగ.వెను వెంటనే బిషప్ జయరావు చలించిన హృదయముతో,క్రీస్తు ప్రేమకు,సేవకు నిదర్శనం గా బాధితులకు అండగా నిలిచి వారికి కట్టుకోవడానికి వస్త్రాలు,నిత్యవసర సరుకులు,ఆర్థిక సహాయం అందించడం జరిగింది.అలాగే విచారణ గురువులు రెవ ఫాదర్ ఈ జీవరత్నం తరపున కుటుంబానికి ఆర్థిక సహాయం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్ జేవియర్ గుడ్ న్యూస్ సిస్టర్స్, ఉపదేశీ ఇందేటి మ్యాథ్యూ,సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్రన్నాయుడు జయంతి వేడుకలు..

తెలుగువారి గొంతును దేశరాజధానిలో వినిపించిన నేత ఎర్రన్నాయుడు టిడిపి నేతలు దాసరి శేషు, రాజనా పండుచింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెంలో మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 69వ జయంతి వేడుకలు వెలమ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజనా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానిక్ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషుతో కలిసి రాజనా పండు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం దాసరి శేషు, రాజనా పండులు మాట్లాడుతూ మారుమూల శ్రీకాకుళం జిల్లాలో పుట్టి తెలుగుదేశం పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి ఢిల్లీ స్థాయిలో తెలుగువారి గొంతు వినిపించిన నాయకుడు ఎర్రన్నాయుడు అని అన్నారు. తెలుగువారికి అండగా

## 11 నెలల చిన్నారి పునర్విక ప్రాణాలను కాపాడేందుకు
## తెలుగు రాష్ట్రాల ప్రజలు ఒకటి పోరాటం చేస్తున్నారు.

11 నెలల చిన్నారి పునర్విక ప్రాణాలను కాపాడేందుకు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఒక్కటై పోరాటం చేస్తున్నారు. అందులో భాగంగా నూజివీడు పట్టణంలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో "సేవ్ పునర్విక" క్యాంపెయిన్ నిర్వహించి విద్యార్థుల నుండి విరాళాలు సేకరించారు.సోషల్ మీడియా ఫాలోయర్ బెజవాడ హరి ముందుకు వచ్చి ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలలను సందర్శిస్తూ పునర్విక ఆరోగ్య పరిస్థితి గురించి విద్యార్థులకు వివరించి విరాళాలు సేకరిస్తున్నారు.నిన్నటి నుండి నూజివీడు ప్రాంతంలోనే సుమారు రూ.2 లక్షల 19 వేల రూపాయలు వసూలైనట్లు తెలిపారు. ఇప్పటివరకు వివిధ ప్రాంతాల్లో రెండు కోట్ల రూపాయలకు పైగా నిధులు సేకరించినట్లు వెల్లడించారు.ఇంకా సుమారు 14 కోట్ల రూపాయలు అవసరమని, ఆ మొత్తాన్ని సేకరించే కార్యక్రమంలో భాగంగా నూజివీడు ప్రాంతంలోని ప్రతి పాఠశాల, ప్రతి కళాశాలను సందర్శిస్తూ యాజమాన్యాలు, విద్యార్థుల భాగస్వామ్యంతో నిధుల సేకరణ కొనసాగిస్తున్నట్లు బెజవాడ హరి మరియు వారి బృందం తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ వైష్ణవి ఎడ్యుకేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ కెత్తే కొండలరావు, హెచ్‌ఓడీ ప్రతాప్ ముందుకు వచ్చి మా స్కూల్ తరఫున నిధుల సేకరణకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఒక చిన్నారి ప్రాణం కాపాడాలనే లక్ష్యంతో సమాజం అంతటా ఒక్కటవ్వడం అరుదైన విషయమని, పునర్విక కోసం జరుగుతున్న ఈ పోరాటం మనుషుల మధ్య ఉన్న మానవత్వానికి నిదర్శనం అని పేర్కొన్నారు.

## ప్రేమకు హద్దులు - బాధ్యతకు విలువలు.

ప్రస్తుత సమాజంలో యువత ఆలోచనలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా ప్రేమ, పెళ్లి విషయాల్లో స్వతంత్ర నిర్ణయాలకు ప్రాధాన్యం పెరిగి, బాధ్యతతో కూడినదిగా లేకపోవడం వల్ల అనేక కుటుంబాల్లో అది కలతలకు కారణమవుతోంది. తిరుపతి జిల్లాలో ప్రేమ పేరుతో కొందరు యువతీ యువకులు తీసుకుంటున్న తొందరపాటు నిర్ణయాలు తల్లిదండ్రుల ఆశలను నిరాశలుగా మిగులుస్తున్న ఘటనలు భారీస్థాయిలో వెలుగులోకి వస్తున్నాయి.. ప్రేమ అనేది తప్పు కాదు. అది మానవ సంబంధాల సారాంశం. కానీ ప్రేమను కేవలం భావోద్వేగాల పరిమితిలోనే చూసి, జీవిత వాస్తవాలను విస్మరించడం ప్రమాదకరమని పెద్దలు సైతం అర్థమయ్యేలా చెప్తున్నప్పటికీ, చదువు పూర్తికాకముందే, ఉపాధి

## ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు
## ఎఫ్.సి.ఆర్.ఎ రెన్యువల్ చేయాలి

వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో మార్చి 10 నుండి పోస్ట్ కార్డుల ఉద్యమం

అనంతపురం వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని ప్రముఖ సేవా సంస్థ 'రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్' (ఆర్డిటి) కు ఎదురవుతున్న ఇబ్బందులపై స్పందించారు.మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ.దశాబ్దాలుగా అనంతపురం జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్డీటీ సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల పేరుతో అనుమతులు నిరాకరించడం వల్ల పేదలకు అందుతున్న సేవలు నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.ఆర్డిటి కి మద్దతుగా మార్చి 10వ తేదీ నుండి వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో తలారి రంగయ్య నాయకత్వంలో భారీ ఎత్తున 'పోస్ట్ కార్డుల ఉద్యమం' చేపట్టనున్నట్లు ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా లక్షలాది మందితో నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పోస్ట్ కార్డులు పంపడం ద్వారా తమ నిరసనను మరియు విజ్ఞప్తిని తెలియజేయనున్నట్లు వారు వెల్లడించారు. ఆర్డిటి వంటి సేవా సంస్థపై రాజకీయ వివక్ష చూపడం తగదని, తక్షణమే కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, బ్రహ్మసముద్రం, శెట్టూరు మండలాల కన్వీనర్లు పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎం.ఎస్ హనుమంతరాయుడు, కంబదూర్ జడ్పీటీసీ గుద్దిళ్ళ నాగరాజు, ఏనుములదొడ్డి సర్పంచ్ విజయ్ కుమార్, కళ్యాణదుర్గం వికలాంగుల విభాగం అధ్యక్షులు పాతలింగ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ఆర్సీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసిన
## అండేపల్లి గాజుల రామాంజనేయులు వైయస్సార్సీపి
## అనంతపురం జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి

వైయస్సార్సీపి అనంతపురం జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శిగా ఇటీవలే నియమితులైన అండేపల్లి గాజుల రామాంజనేయులు అనంతపురంలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ని మరియు కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ని మర్యాదపూర్వకంగా కలిశారు.తనకు ఈ పదవులు దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రజా సమస్యలపై మరియు రైతుల సమస్యలపై పోరాడేందుకు విస్తృతంగా కృషి చేయాలని వారు ఇటీవలే నియమితులైన జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి అయిన అండేపల్లి గాజుల రామాంజనేయులు కి వారు సూచించడం జరిగింది. నాయకులు, కార్యకర్తలు, సమన్వయంతో పనిచేసి జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేతలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిత్రాడ గ్రామంలో జనసేన పార్టీ
## ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో
## పాల్గొన్న శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం చిత్రాడ గ్రామం శెట్టిబలిజ వార్డులో ఉత్సాహ భరితంగా నిర్వహించ బడింది. ఈ డోర్ టు డోర్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్ స్వయంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెంకే జగదీష్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సంకల్పం, పారదర్శక పరిపాలన, సామాజిక న్యాయం పట్ల అంకితభావం కారణంగా అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం స్వీకరిస్తున్నారని తెలిపారు.చిత్రాడ గ్రామంలోని శెట్టిబలిజ వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు చేపట్టడం ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు నేరుగా చేరవేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.సామాజిక సమానత్వం, యువతకు అవకాశాలు, మహిళా సాధికారత మరియు పారదర్శక రాజకీయాల సాధనలో జనసేన పార్టీ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## పెన్షనర్ల ఆవేదన: 30 నెలల డీఆర్
## బకాయిలు తక్షణమే చెల్లించాలి

కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని విశ్రాంత ఉద్యోగులు మరియు కుటుంబ పెన్షనర్ల సమస్యలపై మంగళవారం విశ్రాంత ఉద్యోగ సంఘ సభ్యులు గళమెత్తారు. స్థానిక సహాయ ఖజానా కార్యాలయంలో సహాయ ఖజానాధికారి (ఏ టి ఓ) సరస్వతి కి మరియు ఉప ఖజానాధికారి (ఎస్ టి ఓ) శ్రీనివాసులు కి సంఘ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు.ప్రధాన సమస్య, నిలిచిపోయిన కరువు భృతి (డి.ఆర్)2018 జూలై నుండి 2020 డిసెంబర్ వరకు పెండింగ్‌లో ఉన్న 30 నెలల కరువు భృతి (డి.ఆర్) బకాయిలు చాలా మంది కుటుంబ పెన్షనర్లకు మరియు మరణించిన పెన్షనర్ల వారసులకు ఇంకా జమ కాలేదని సంఘ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ఈ ఆర్థిక ప్రయోజనాన్ని జారీ చేసినప్పటికీ, సాంకేతిక కారణాల వల్లనో లేదా ఇతర జాప్యం వల్లనో క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారుల బాధ్యతపై వినతి,ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.ప్రభుత్వం కల్పించిన ఆర్థిక ప్రయోజనం చిట్టచివరి పెన్షనర్‌కు కూడా అందేలా చూడటం అధికారుల బాధ్యత. కొంతమందికి లబ్ధి చేకూరి, మరికొందరికి అందకపోవడంతో వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్లు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. వెంటనే పెండింగ్ బకాయిలను పరిశీలించి, అందరికీ న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంఘ ప్రధాన కార్యదర్శి తిప్పే స్వామి, పూర్వ అధ్యక్షులు శివప్రసాద్, సభ్యులు మరెన్న, అంపన్న, విజయ్ కుమార్, ఇస్మాయిల్, గంగప్ప, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.సారాంశం, ప్రభుత్వం నుండి రావాల్సిన 30 నెలల డీఆర్ బకాయిలు వెంటనే చెల్లించి, కుటుంబ పెన్షనర్లకు మరియు వారసులకు అండగా నిలవాలని అధికారులు హామీ ఇవ్వాలని సంఘ సభ్యులు కోరారు.

## ఏసీబీ వలలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్!

పశ్చిమ గోదావరి అవినీతి తిమింగలాలపై ఏసీబీ అధికారులు మరోసారి విరుచుకుపడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో భారీగా లంచం తీసుకుంటూ అటవీ శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు.భీమవరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సురేష్, ఒక పని నిమిత్తం బాధితుడి నుంచి 4 లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలోని బృందం పక్కా ప్రణాళికతో దాడులు నిర్వహించింది.రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్ సురేష్ తన కార్యాలయంలో బాధితుడి నుంచి నగదు తీసుకుంటుండగా అధికారులు మెరుపు దాడి చేసి పట్టుకున్నారు.నగదు స్వాధీనం: నిందితుడి వద్ద నుంచి రూ. 4 లక్షల లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలు : ప్రస్తుతం సురేష్ కార్యాలయం మరియు నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది."అవినీతికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు" అని ఏసీబీ అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## క్షేమంగా గమ్యం చేరాలి
### న్యూ సైన్స్ డిగ్రీ కాలేజ్ లో అవగాహన కార్యక్రమం




జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి24(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీస్ ఆదేశాల మేరకు, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు సూచనల మేరకు, వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో అరైవ్ అండ్ అలైవ్ సెకండ్ ఫేజ్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హంటర్ రోడ్ న్యూ సైన్స్ డిగ్రీ కాలేజ్ నందు కాజీపేట ట్రాఫిక్ సిఐ పి. వెంకన్న ఆధ్వర్యంలో అరైవ్ అండ్ అలైవ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ డ్రైవింగ్ గురించి విద్యార్థులకు పవర్పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేశారు. డిఫెన్స్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను, హెల్మెట్ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరు 18 సంవత్సరములు దాటిన తర్వాత లైసెన్స్ విధిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం నందు సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ అడిషనల్ డిసిపి రాయల ప్రభాకర్ రావు, ట్రాఫిక్ ఏసిపి టి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ కమలాకర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ట్రాఫిక్ ఎస్ఐలు శ్రావణ్ కుమార్, సంపత్, కాజీపేట ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం శాయంపేట ట్రాఫిక్ జంక్షన్ లో హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్న వారిని గుర్తించి వారందరికీ హెల్మెట్ ధరించడం ఆవశ్యకతను తెలియజేసి, వారికి పోలీస్ అధికారులు హెల్మెట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ సిబ్బందితో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.


లోకల్ గైడ్ తెలంగాణ

బుధవారం - 25 - ఫిబ్రవరి - 2026

# ముచ్చటైన మరో మూడు పక్షులు







## పసుపు చెంప పిట్ట , పసుపు గొంతు బుల్‌బుల్ పిట్ట , లీసెర్ విజిలింగ్ డక్ బేబీ

## శేషాచల అడవుల్లో గుర్తించిన గరుడ అట్లాస్ బృందం

## తిరుపతి ప్రాంతంలో ఇప్పటివరకు 274 పక్షిజాతుల గుర్తింపు

తిరుపతి సిటీ: తిరుపతి శేషాచల అడవుల్లో తిరుపతి నేచర్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సహకారంతో మరో మూడు అరుదైన పక్షి జాతుల్ని గుర్తించినట్టు గరుడ అట్లాస్ బృందం ఆదివారం వెల్లడించింది. తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐజర్) బృందంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 50 మంది పరిశోధకులు పక్షిజాతుల గణన, వాటి వైవిధ్యం, మనుగడ, జీవన విధానంపై ప్రత్యేక సర్వే చేపట్టారు. 2022లో ఏర్పడిన తిరుపతి బర్డ్ అట్లాస్ ఇటీవల గరుడ అట్లాస్‌గా పేరు మార్చుకుని తిరుపతి పరిసర ప్రాంతాల్లోనూ, శేషాచల అడవుల్లోనూ సంచరించే పక్షిజాతుల డేటాను సేకరించేందుకు శ్రీకారం చుట్టింది. విడతల వారీగా అటవీ ప్రాంతాలలో సర్వే చేపట్టి అరుదైన పక్షి జాతులను గరుడ అట్లాస్ బృందాలు కెమెరాల్లో బంధిస్తున్నాయి. తిరుపతి ప్రాంతంలో తొలిసారిగా పసుపు చెంప పిట్ట (ఇండియన్ ఎల్లో టిట్) అనే అరుదైన పక్షిని కనిపెట్టామని గరుడ అట్లాస్ ప్రతినిధులు చెప్పారు. వీటితో పాటు పసుపు గొంతు బుల్‌బుల్ పిట్ట (ఎల్లో థ్రోటెడ్ బుల్‌బుల్), లీసెర్ విజిలింగ్ డక్ బేబీ వంటి అరుదైన పక్షిజాతులు తిరుపతి ప్రాంతంలో ఉండటం విశేషమన్నారు. కొండలపై నివసించే రాప్టర్ ఐన్ షాహీన్ ఫాల్కన్ పక్షులు సైతం తిరుమల ఘాట్ రోడ్డులో ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడం హర్షణీయమని తెలిపారు.

### ఇప్పటివరకు 274 పక్షిజాతుల గుర్తింపు

మానవ సమాజంతో పక్షిజాతుల అనుబంధాన్ని బలోపేతం చేసేందుకు ఈ సర్వే చేపట్టినట్లు ఐజర్ బృందంలో పరిశోధకుడైన హరీష్ పేర్కొన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తమ బృందాలు ఇప్పటివరకు తిరుపతి పరిసర ప్రాంతాల్లో 55 వేల పక్షుల గమనాలను పరిశీలించాయని చెప్పారు. ఇందులో 274 పక్షిజాతులు ప్రకృతిలో మమేకమై ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 5 ఎడిషన్లలో పక్షి జాతుల డేటాను సేకరించామని, వాటిని పూర్తి స్థాయిలో మ్యాపింగ్ చేశామని తెలిపారు. ఆయన వెంట పుష్యామిత్ర, టీఎన్ఎస్ ప్రతినిధి పి రామచంద్రారెడ్డి తదితరులున్నారు.

# దమ్ముంది.. దన్ను కావాలి

## ఇప్పటికైతే మనది 10వ స్థానం

## ఏఐ మేధోనిధి.. ఇండియా!

## మెరికలున్నా సదుపాయాల్లేవు

## నైపుణ్యం ఒక్కటే సరిపోదు

## సూపర్ కంప్యూటర్‌లు... భారీ పెట్టుబడులు అవసరం

## ఏఐ సదస్సు చూపిన 'ఇంపాక్ట్'



ఢిల్లీలో ఐదు రోజుల ఐఏ ఇంపాక్ట్ సదస్సు ఇటీవలే ముగిసింది. ఇండియా ఈ సదస్సును మొదటిసారి నిర్వహించింది. ప్రపంచ దేశాల నాయకులు ఇందులో పాల్గొన్నారు. కొత్త ఆవిష్కరణలపై అంతా దృష్టి పెట్టారు. ఇండియాకైతే ఇది ఒక కీలకమైన సందర్భం. మన ఏఐ వ్యవస్థలో ఉన్న బలాలు, పూరించుకోవలసిన లోట్లను ఈ సదస్సు స్పష్టం చేసింది.

### నిపుణుల సంఖ్యలో రెండో స్థానం

ఏఐ రంగంలో మెరికలు ఉన్న దేశంగా ఇండియా పేరు పొందింది. కానీ మౌలిక సదుపాయాల విషయంలో వెనుకబడి ఉంది. 2024 'టార్టాయిస్ గ్లోబల్ ఏఐ ఇండెక్స్' ప్రకారం, ఏఐ సామర్థ్యంలో ఇండియా ప్రపంచంలో 10వ స్థానంలో ఉంది. ఏఐ నిపుణుల సంఖ్యలో మాత్రం 2వ స్థానంలో నిలిచింది.

### సౌకర్యాలలో 68వ స్థానం

ఏఐ ఆపరేషన్స్‌లో ఇండియా 3వ స్థానంతో మంచి ప్రతిభ కనబరిచింది. అయితే కంప్యూటింగ్ పవర్, ఇతర సౌకర్యాల విషయంలో 68వ స్థానంలో ఉంది. ఈ కారణంగా అమెరికా, చైనాతో పోటీ పడటం భారత్‌కు కష్టం కావచ్చన్న అభిప్రాయం ఏఐ పరిశ్రమంలో వ్యక్తం అవుతోంది.

### ఉన్నది కొన్నే సూపర్ కంప్యూటర్‌లు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యంత శక్తివంతమైన 500 సూపర్ కంప్యూటర్లలో ఇండియా వాటా కేవలం 1 శాతం మాత్రమే. అంటే, ఏఐకి కావలసిన కంప్యూటింగ్ సామర్థ్యం మన దగ్గర చాలా తక్కువగా ఉంది. అమెరికా ఈ విషయంలో చాలా ముందుంది. ప్రపంచంలోని మొత్తం సూపర్ కంప్యూటర్లలో 35 శాతం సిస్టమ్‌లు, దాదాపు 48 శాతం కంప్యూటింగ్ సామర్థ్యం అమెరికా దగ్గరే ఉంది.

### ట్రైనింగ్ డేటాలో 3 శాతం వాటా

ఏఐ ట్రైనింగ్ డేటా రంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడులలో భారతదేశం వాటా కేవలం 3 శాతం మాత్రమే. అంటే, మన దేశానికి చాలా తక్కువ పెట్టుబడులు అందుతున్నాయి. ఈ విషయంలో అమెరికా 56 శాతంతో అందరికంటే ముందుంది. ఆ తర్వాత చైనా 17 శాతంతో, ఐరోపా సమాఖ్య దేశాలు 15 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

### ప్రపంచాన్ని శాసించగలమా?

మన దగ్గర అద్భుతమైన తెలివితేటలు కలిగిన నిపుణులు ఉన్నారు. కానీ, ఆ తెలివితేటలకు తగ్గట్టుగా శక్తివంతమైన కంప్యూటర్లు, భారీ పెట్టుబడులు తోడవాల్సి ఉంది. అమెరికా, చైనా వంటి దేశాలతో పోటీ పడాలంటే, కేవలం సాఫ్ట్‌వేర్ నైపుణ్యం మాత్రమే సరిపోదు; సొంతంగా డేటా సెంటర్లు, సూపర్ కంప్యూటర్లను పెంచుకోవాలి. అప్పుడే ఇండియా ఏఐ ప్రపంచాన్ని శాసించ గలుగుతుంది.

**హెచ్.పి.సి. సిస్టమ్ : హై పెర్ఫార్మింగ్ కంప్యూటింగ్ (యంత్ర సామర్థ్యం)**

**హెచ్.పి.సి. కెపాసిటీ : హై పెర్ఫార్మింగ్ కెపాసిటీ (శక్తి సామర్థ్యం)**

**హెచ్.ఐ.సి.: హై ఇన్‌కం కంట్రీస్; యు.ఎం.ఐ.సి.: అప్పర్ మిడిల్ ఇన్‌కం కంట్రీస్**

**ఎల్.ఎం.ఐ. సి. : లోయర్--మిడిల్ ఇన్‌కం కంట్రీస్**

# నేటి పాత స్మార్ట్‌ఫోన్లే... రేపటి ఫైటర్ జెట్లు!

## ఫోన్ల నుంచి అరుదైన మూలకాల వెలికితీతకు యత్నాలు

కొత్త ఫోన్ కొనగానే పాతదానిని చెత్త ఫోన్ అంటూ చెత్తబుట్టలో పడేయడం చాలామందికి అలవాటు. కానీ ఆ పాత ఫోన్‌లో 'రేర్ ఎర్త్ ఎలిమెంట్స్'గా పిలిచే అత్యంత విలువైన భూ అయస్కాంత మూలకాలు అత్యంత సూక్ష్మపరిమాణంలో ఉంటాయి. వాటిని విదేశాల నుంచి వేలాది కోట్లు వెచ్చించి దిగుమతి చేసుకునే బదులు ఈ పాత ఫోన్ల నుంచే సంగ్రహిస్తే? కేంద్రం ఇప్పుడు సరిగ్గా ఇలాంటి ఆలోచనే చేస్తోంది. తద్వారా లక్షల కోట్ల విదేశీమారక ద్రవ్యం ఆదా అవుతుందని భావిస్తోంది! "టన్ను ముడిఖనిజం నుంచి కేవలం ఒకట్రెండు కిలోల కోబాల్ట్ మాత్రమే తీయగలం. అదే టన్ను పాత బ్యాటరీల నుంచి ఏకంగా 50 నుంచి 80 కేజీల దాకా సమీకరించవచ్చు. పైగా ముడిఖనిజ కోబాల్ట్ కంటే ఇది 40 ఎక్కువ గాఢత కలిగి ఉంటుంది" అని గ్రేటర్ నోయిడా కేంద్రంగా పనిచేసే లిథియం--అయాన్ బ్యాటరీ తయారీ సంస్థ 'లోహం' రీసైక్లింగ్ హెడ్ సయ్యద్ గజన్‌ఫర్ అబ్బాస్ సాఫ్వీ చెప్పారు. "ఇప్పటికే ఎంతో శ్రమించి తయారుచేసిన స్మార్ట్‌ఫోన్ వంటి ఈ--వేస్ట్‌లో ఎంతో విలువైన ఖనిజాలుంటాయి. వాటిపై భారత్ ఇప్పటిదాకా సరైన దృష్టి సారించలేదు" అని ఈ--వేస్ట్ మేనేజ్‌మెంట్, లిథియం--అయాన్ బ్యాటరీ కంపెనీ అట్టెరో సహ వ్యవస్థాపకుడు నితిన్ గుప్తా చెప్పారు. యుద్ధ విమానాలు అత్యంత తేలిగ్గా, అత్యంత దృఢంగా ఉండటానికి నియోడైమియం వంటి ఈ మూలకాలే కారణం. వాటిలో ఇంధనం ప్రవాహాలు, రెక్కల కదలికలు, కాక్‌పిట్‌కు కరెంటు సరఫరా చేసే జనరేటర్లను పర్యవేక్షించే సెన్సార్లకు అవే శక్తినందిస్తాయి. "భారత్ ప్రస్తుతం ఈ--వేస్ట్‌ను విదేశాలకు అనవసరంగా ఎగుమతి చేస్తోంది. అలాగాక భారత్‌లోనే భారీగా శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. తద్వారా ఈ--వేస్ట్‌లోని భూ అయస్కాంత మూలకాలను సంగ్రహించి యుద్ధ విమానాల తయారీకి సదీ?వనియోగం చేసుకోవచ్చు. అత్యంత అరుదైన ఖనిజాల కోసం చైనా వంటి ప్రత్యర్థి దేశాలపై ఆధారపడే దురవస్థ తొలగుతుంది" అని ముంబై కేంద్రంగా పనిచేసే శుద్ధ సాంకేతిక సంస్థ 'లీకో' సీఈవో గౌరవ్ దోల్వానీ అన్నారు.




# మనోవేదనను 'మెషీన్' చెప్పేస్తుంది

## వాయిస్ శాంపిల్స్‌ను చిటికెలో విశ్లేషించి ముందే అప్రమత్తం చేస్తున్న మెషీన్ లెర్నింగ్ మోడల్స్

## తొలిదశలోనే మనోవ్యాధి లక్షణాలను పసిగట్టడంలో దోహదపడుతున్న సాంకేతికత

## తాజా ప్రయోగాల్లో 70 శాతం నుంచి 96 శాతం వరకు కచ్చితత్వంతో ఫలితాలు

## ఢిల్లీ ఎయిమ్స్ చేపట్టినపరిశోధనలో 78 శాతం కచ్చితత్వం నమోదు



ఒకరు చెబుతున్నది నిజమో లేక అబద్ధమో లై డిటెక్టర్ టెస్ట్ చిటికెలో చెప్పేస్తుంది. నాడీ స్పందనలు, బీపీలో హెచ్చుతగ్గులు, శ్వాస తీసుకోవడంలో మార్పులను విశ్లేషించి ఆయా అంశాలను నిర్ధారిస్తుంది. అదే తరహాలో డిప్రెషన్‌ను కేవలం ఒక్క వాయిస్ శాంపిల్‌తో మెషీన్ లెర్నింగ్ చాలా వరకు కచ్చితత్వంతో తొలిదశలోనే గుర్తిస్తోంది! ఈ మేరకు సాగిన అధ్యయనాల్లో ఈ విషయం వెల్లడైంది. సంప్రదాయ చికిత్సా పద్ధతుల్లో డిప్రెషన్‌ను నిర్ధారించేందుకు వైద్యులు రోగులను కొన్ని ప్రశ్నలడిగి వారి భావోద్వేగ పరిస్థితులను అంచనా వేస్తుంటారు. అయితే ఈ పద్ధతిలో బాధితులు వారంతట వారుగా ముందుకొస్తే తప్ప వైద్య సాయం చేసేందుకు వీలు ఉండదు. దీనివల్ల చాలా సందర్భాల్లో బాధితులకు వైద్య సహాయం ఆలస్యం అవుతోంది. కానీ శాస్త్రవేత్తలు ఈ సమస్యను అధిగమించేందుకు ఏఐ సాంకేతికతను తెరపైకి తెచ్చారు. కుంగుబాటుకు గురైన వారి స్వరంలో హెచ్చుతగ్గులను మెషీన్ లెర్నింగ్ అల్గోరిథంల సాయంతో విశ్లేషిస్తున్నారు. కేవలం వాట్సాప్ ఆడియో ఫైల్స్‌ను విశ్లేషించడం ద్వారా డిప్రెషన్ బాధితుల లక్షణాలను 70 శాతం నుంచి 96 శాతం వరకు కచ్చితత్వంతో మెషీన్ లెర్నింగ్ టూల్స్ గుర్తిస్తున్నట్లు ప్రయోగాత్మకంగా నిరూపిస్తున్నారు. 25--30 సెకన్ల ఆడియో ఫైల్‌లోని స్వరంలో హెచ్చుతగ్గులు, వాల్యూమ్, స్పీచ్ రేట్ వంటి శబ్ద లక్షణాలను విశ్లేషించడం ద్వారా ఆయా వ్యక్తుల మనోవ్యథను మెషీన్ లెర్నింగ్ మోడల్స్ గుర్తిస్తున్నట్లు చెబుతున్నారు.

### ఎయిమ్స్‌పరిశోధన ఇలా...

డిప్రెషన్‌ను ముందుగానే గుర్తించడానికి స్పీచ్ అనాలిసిస్ ఒక ఆచరణాత్మక సాధనంగా ఉంటుందా అనే అంశాన్ని పరిశీలించేందుకు ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) పరిశోధన నిర్వహించింది. ఇందులో భాగంగా పరిశోధకులు 423 మంది వాలంటీర్ల నుంచి (ప్రధానంగా 18--25 సంవత్సరాల ఏళ్ల వారు) సంతోషం, బాధలో ఉన్నప్పుడు మాట్లాడిన స్వర నమూనాలను సేకరించి విశ్లేషించారు. ఈ ప్రయోగంలో పాల్గొన్న వాలంటీర్లు వారి క్లినికల్ మానసిక ఆరోగ్య స్థితిని నిర్ధారించుకోవడానికి ప్రామాణిక మానసిక పరీక్షలను కూడా చేయించుకున్నారు. ఈ అధ్యయనంలో వారి స్వరం, స్వర స్థాయి, స్వర శక్తితో సహా వాక్పటిమ, ఉచ్చారణ, ఇతర గుర్తులపై పరిశోధకులు దృష్టి సారించారు. దీనిప్రకారం నిరాశతో మాట్లాడిన సందర్భాల్లో వాక్పటిమ, భావోద్వేగ స్వరం, తక్కువ స్వర స్థాయిలను గమనించారు. అలాగే వాయిస్ విశ్లేషణను క్లినికల్ డేటాతో పోల్చినప్పుడు నమూనా నాణ్యతను బట్టి మెషీన్ లెర్నింగ్ మోడల్స్‌దాదాపు 60 శాతం నుంచి 78 శాతం కచ్చితత్వంతో నిస్పృహ లక్షణాలను సరిగ్గా అంచనా వేశాయని గుర్తించారు.

### వాయిస్ నోట్స్ ద్వారా...

పీఎల్‌వోఎస్ మెంటల్ హెల్త్‌లో ప్రచురితమైన మరో నివేదిక ప్రకారం బ్రెజిల్‌కు చెందిన మానసిక వైద్య పరిశోధకుడు విక్టర్ ఒటాని నేతృత్వంలోని పరిశోధకులు... డిప్రెసివ్ డిజార్డర్ లక్షణాలు ఉన్న, అవి లేని వ్యక్తులను వేరు చేయడంలో మెషీన్ లెర్నింగ్ మోడళ్లు సహాయపడతాయా అని పరీక్షించారు. ఈ అధ్యయనంలో పాల్గొన్న వారి నుంచి స్వల్ప వ్యవధిగల వాట్సాప్ వాయిస్ సందేశాలను రికార్డ్ చేశారు. ఆ ఆడియో క్లిప్‌ల నుంచి సేకరించిన శబ్ద లక్షణాలపై ఏడు వేర్వేరు మెషీన్ లెర్నింగ్ నమూనాలు, ప్రామాణిక క్లినికల్ ఇంటర్వ్యూలను ఉపయోగించి కుంగుబాటును నిర్ధారించారు. దీని ప్రకారం ఏఐ నమూనాలు మహిళల్లో 91.67 శాతం వరకు, పురుషులలో 80 శాతం వరకు కచ్చితత్వంతో కుంగుబాటును గుర్తించాయి.


### ఇతర ప్రపంచ అధ్యయనాలు ఏమి చెబుతున్నాయి...

ది యానల్స్ ఆఫ్ ఫ్యామిలీ మెడిసిన్‌లో ప్రచురితమైన మరో అధ్యయనం మాటలు, స్పందనల్లోని నిరాశను గుర్తించడానికి ఏఐ--ఆధారిత వాయిస్ బయోమార్కర్ సాధనాన్ని మూల్యాంకనం చేసింది. మెషీన్ లెర్నింగ్ సాధనం 70 శాతం కంటే ఎక్కువ కేసుల్లో ఆడియో ఫైల్‌ను సమర్పించిన 25 సెకన్లలోనే మోస్తరు నుంచి తీవ్ర నిరాశలో ఉన్న బాధితుల స్వరాలను గుర్తించింది. యూఎస్, కెనడాలోని దాదాపు 15,000 మంది వయోజనుల నుంచి సేకరించిన వాయిస్ రికార్డింగ్‌లను పరిశోధకులు విశ్లేషించి అల్గోరిథం ఇచ్చిన ఫలితాలను ప్రామాణిక డిప్రెషన్ ప్రశ్నపత్రాలతో పోల్చినప్పుడు ఈ మేరకు ఫలితాలు వచ్చాయి. అయితే ఈ విధానం క్లినికల్ డయాగ్నోసిస్‌కు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని పరిశోధకులు స్పష్టం చేశారు.

# వందలసార్లు చార్జ్ చేసినా... అస్సలు తగ్గని సామర్థ్యం!

## జింక్ అయాన్ బ్యాటరీ ఆవిష్కరణ

## నీటి ఆధారిత మూలకాలతో తయారీ



మనం ప్రస్తుతం వాడుతున్న బ్యాటరీలన్నీ మండే స్వభావమున్న రసాయనాలతో తయారు చేసినవే. వాటికి పూర్తి భిన్నంగా నీటి ఆధారిత అణువులతో రూపొందిన వినూత్న జింక్ అయాన్ బ్యాటరీని సెంటర్ ఫర్ నానో అండ్ సాఫ్ట్ మెటీరియల్స్ (సీఈఎన్ఎస్) పరిశోధకులు అభివృద్ధి చేశారు. దీంతో పునరుద్పాతక ఇంధన నిల్వ మరింత భద్రంగా, చవగ్గా, విశ్వసనీయంగా మారనుంది. ఈ విధానంలో తయారైన జింక్ అయాన్ బ్యాటరీని 500 సార్లు చార్జ్ చేసి వాడాక కూడా అచ్చం కొత్తదాని మాదిరిగా ఏకంగా 98 శాతం సామర్థ్యంతో పని చేస్తోందని పరిశోధకులు వెల్లడించారు! సౌర ఫలకాలు, విండ్ టర్బైన్ల నుంచి తయారైన విద్యుత్‌ను నిల్వచేసేందుకు దోహదపడే జింక్ భూమిపై చవగ్గా, సులభంగా, విస్తారంగా లభిస్తుంది. బ్యాటరీలో జింక్ ఒకవైపు పొరగా పనికొస్తుంది. మరోవైపు క్యాథోడ్‌గా ఏ మూలకాన్ని వాడాలనేది ఇన్నాళ్లూ సమస్యగానే మిగిలిపోయింది. ఈ సవాలుకు మాలిబ్డినం డైసలై?పడ్‌తో సీఈఎన్ఎస్ శాస్త్రవేత్తలు పరిష్కారం చూపారు. మాలిబ్డినం, సల్ఫర్‌లతో దాన్ని తయారుచేశారు. సల్ఫర్ నుంచి అత్యంత పల్చటి పొరలను అభివృద్ధి చేశారు. అవి శక్తిని నిల్వ చేసుకోవడమే గాక నిరంతరాయంగా సరఫరా కూడా చేయగలవని నిరూపించారు. నియంత్రిత వేడి వ్యవస్థ విధానం ద్వారా దీన్ని సుసాధ్యంచేశారు. దీంతో బ్యాటరీని చార్జ్ చేసినప్పుడు శక్తి సులభంగా లోపలికి వెళ్లడమే గాక అంతే సులభంగా డిశ్చార్జ్ అవుతోంది. భద్రమైన, అత్యంత సుస్థిరమైన ఆపరేటింగ్ పరిమితి అయిన 0.2--1.3 ఓల్ట్ స్థాయిని శాస్త్రవేత్తలు సాధించారు. తద్వారా బ్యాటరీ పాడవకుండా వందలసార్లు చార్జ్ చేసుకుని వాడుకోవచ్చు. చార్జింగ్ అనంతరం వాడే క్రమంలో కేవలం 0.3 శాతం శక్తి మాత్రమే వృథాగా పోతోంది. మిగతాదంతా బ్యాటరీలోనే నిల్వ ఉంటోంది. ఇలా 99.7 శాతం 'కొలంబిక్ ఎఫీషియెన్సీ' సాధించడం విశేషం. ఈ కాయిన్--సెల్ నమూనా బ్యాటరీని ఎల్‌సీడీ టైమర్‌కు చార్జింగ్ పెట్టడం ద్వారా వాణిజ్య స్థాయిలో విజయవంతంగా పరీక్షించారు. ఈ పరిశోధన వివరాలు అమెరికా కెమికల్ సొసైటీ 'ఎనర్జీ అండ్ ఫ్యూయల్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

# దిశా కమిటీ సభ్యురాలుగా పోలపల్లి సర్పంచ్ హేమలత బాలాజీ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 24 : ఖమ్మం జిల్లా దిశా కమిటీ సభ్యురాలుగా నన్ను నియమించడం నా జీవితంలో ఒక గొప్ప బాధ్యత గా భావిస్తున్నాను. పొలంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ప్రజల ఆశీస్సులతో పనిచేస్తున్న నాకు ఈ అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను.ప్రజాసేవే నా ధేయంగా, గ్రామ అభివృద్దె నా లక్ష్యంగా ఇప్పటివరకు పనిచేసినట్లే ఇకపై మరింత అంకితభావంతో పని చేస్తాను. నా మీది ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోను వమ్ము చేయను. దిశా కమిటీ సభ్యురాలిగా జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారుల దృష్టికీ తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తాను.కాంగ్రెస్ పార్టీ ఆశయాలను అనుగుణంగా, ప్రభుత్వ వీధి విధానాలను పాటిస్తూ ప్రజల కు మరింత సేవ చేయడం నా కర్తవ్యం గా భావిస్తున్నాను. ఈ భాద్యత నాకు ప్రజలకు ఇంకా ఎక్కువగా చేరువయ్యే అవకాశాన్ని కల్పించ్చిందని నేను నమ్ముతున్నాను. ప్రజల సహకారం, ఆశీస్సులతో పొలంపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు నిరంతరం శ్రమిస్తాను.ఈ గౌరవాన్ని ఒక పదవీగా కాకుండా ప్రజల పట్ల ఉన్న భాద్యతగా స్వీకరిస్తూ, సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని వినమ్రంగా తెలియజేసుకుంటున్నాను అంటున్న పొలంపల్లి సర్పంచ్ ధారవత్ హేమలత బాలాజీ.

# తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు మల్లారం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్



ఖమ్మం తల్లాడ:లోకల్ గైడ్ :తల్లాడమండల పరిధిలోని మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ రాబోయే వేసవి ఎద్దడిని తట్టుకునేందుకు చెరువు కట్ట కింద ఉన్న బావికి మోటార్ బిగించి గ్రామంలో మంచినీటిని సరఫరా చేసేందుకు మంగళవారం సమాయత్తం అయ్యారు, వేసవిలో నీటి ఎద్దడిని తట్టుకునేందుకు ముందస్తు ప్రణాళికతో సర్పంచ్ చేపట్టిన ముందస్తు చర్యలకు గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధారావత్తు యశోద,మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు, తల్లాడ మండలం ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా అంజయ్య, గ్రామ పంచాయతి సిబ్బంది. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీపథకం అడిట్ -సూర్యతండా సర్పంచ్ రాందాస్ నాయక్




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 24 : కారేపల్లి మండలం సూర్యతండా గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరం ఉపాధి హామీ పథకం స్పెషల్ అడిట్ ను సర్పంచ్ రాందాస్ నాయక్ నిర్వహించడం జరిగింది. తదనంతరం సర్పంచ్ గ్రామ ప్రజలను ఉదేశించి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నందు ఉపాధి హామీ పథకం పనుల్లాల్లో ఏమైనా జాప్యం జరిగిన, కొత్తపనులకు సంబ్బందించిన ధరఖాస్తులను పంచాయతీ ఆఫీస్ నందు సమర్పించాలని, గ్రామాలల్లో ఏమైనా సమస్యలు ఉన్న తమ దృష్టికీ తీసుకురావాలని పంచాయతీ ఆఫీస్ లో ఎల్లవేళ్ళలా నేను, సిబ్బంది అందుబాటులో ఉండి సమస్యలా పరిష్కార దిశ గా కృషి చేస్తాను అనీ సర్పంచ్ రాందాస్ నాయక్ పలకడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ సునీత, పంచాయతీ సెక్రటరీ భార్గవి , పాత సెక్రటరీ సంతోష్, అడిట్ ఆఫీసర్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అవగాహన..డీసీపీ

## ఈస్ట్ జోన్ డీసీపీ అంకీత్ కుమార్



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి24(లోకల్ గైడ్ న్యూస్):మంగళవారం రోజున ఆత్మకూరు ప్రధాన కేంద్రంలో అరైవ్ అండ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఈస్ట్ జోన్ డీసీపీ అంకీత్ కుమార్,పరకాల ఏసీపీ సతీష్ బాబు,మణీషా నెహ్రాహాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు సభను ఉద్దేశించి మాట్లాడి రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా నియమాలు, హెల్మెట్ ధరించే అవసరం,ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు ప్రజలకు హెల్మెట్లు పంపిణీ చేశారు.అదేవిధంగా రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించేందుకు ఆత్మకూరు పోచమ్మ ఆలయం నుండి గూడెఫడ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ సంతోష్,ఎస్ఐ తిరుపతి ,ఎస్ఐ సతీష్,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# దట్టమైన అడవిలో ఏకాకి పోరాటం ఒకే ఒక కుటుంబం 15 ఏళ్ల వనవాసం!

### స్పందించిన దాతలు.. ఐదు కిలోమీటర్లు నడిచి నిత్యావసరాల పంపిణీ



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : చుట్టూ క్రూరమృగాలు దట్టమైన అడవి జనసంచారానికి 10 కిలోమీటర్ల దూరం అయినా సరే, ఆ అడవినే నమ్ముకుని గత 15 ఏళ్లుగా ఒకే ఒక కుటుంబం జీవనం సాగిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కావడిగుండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పాత గోగులపూడి గ్రామంలో నివసిస్తున్న ఆ కుటుంబం దీనస్థితిపై మీడియా కథనాలతో ఎట్టకేలకు మానవత్వం స్పందించింది. పరిపాలన సౌలభ్యం కోసం అందరూ ఊళ్లు విడిచి వెళ్లినా, గురుగుంట్ల రెడ్డయ్య, భార్య లక్ష్మి, కుమారుడు గంగిరెడ్డి మాత్రం తమకు ఈ అడవే లోకమని అక్కడే ఉండిపోయారు. చావైనా బ్రతుకైనా ఇక్కడే అని వారు భీష్మించుకోవడంతో, కనీసం వారికి కనీస అవసరాలైనా తీర్చాలనే సంకల్పంతో ములకలపల్లి, అశ్వారావుపేట రిపోర్టర్లు నడుం బిగించారు. వారు చేసిన ప్రయత్నం ఫలించి పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి రామావత్ అనిష్ రూపంలో ఒక దాత ముందుకు వచ్చారు. రమావత్ అనిష్ సుమారు 15 వేల రూపాయల విలువైన నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలు, సోలార్ లైట్లు,



పండ్లు మరియు తినుబండారాలను అందజేశారు. వీటిని తీసుకుని మీడియా సోదరులు పోతుగంటి క్రాంతి, ఉదయరాఘవేంద్ర, కావడిగుండ్ల సర్పంచి బాడిష లక్ష్మణరావు, వాసం బుచ్చిరాజు, గురుగుంట్ల బాబురెడ్డి, గోగులపూడి వాసులు తదితరులు గుబ్బల మంగమ్మ ఆలయం నుండి సుమారు 5 కిలోమీటర్లు కాలినడకన ఆ వస్తువులను మోసుకుంటూ దట్టమైన అడవి గుండా ప్రయాణించి పాత గోగులపూడి చేరుకున్నారు. రెడ్డయ్య కుటుంబానికి ఆ వస్తువులను అందజేసి వారికి మేమున్నామనే భరోసా ఇచ్చారు. వారికి శాశ్వత నివాసం కల్పించడమే మా లక్ష్యంగా జనజీవనం లోకి రాలేని ఆ కుటుంబానికి అడవిలోనే అన్ని సౌకర్యాలు కల్పించేలా దాతలతో చర్చిస్తున్నామని తెలిపారు.

### కలెక్టర్, ఐటీడీఏ స్పందించాలి!

ఒక కుటుంబం ఇంతటి గడ్డు పరిస్థితుల్లో ఉన్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ స్పందించి ఆ కుటుంబానికి తక్షణ సహాయం అందించి, వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నారు.దాతలకు విజ్ఞప్తిఈ ఏకాకి కుటుంబానికి సాయం చేయాలనుకునే వారు కావడిగుండ్ల గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులను, గోగులపూడి వాసులను సంప్రదించి తమ వంతు సహకారాన్ని అందించవచ్చని, రాబోయే రోజుల్లో వారికి శాశ్వత నివాస గృహాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని వాడుకోరారు. ఈ కార్యక్రమంలో రాము, మంగిరెడ్డి, బాబు రెడ్డి మరియు గోగులపూడి యువత పాల్గొని తమ సేవాగుణాన్ని చాటుకున్నారు.

# వారంలో ఓటర్ 80 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.




నారాయణపేట ఫిబ్రవరి 24(లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రతీ ఇంటికి వెళ్ళి ఖచ్చితమైన ఓటరు గుర్తింపుతో ప్రోసిడింగ్ మ్యాపింగ్, ఎలక్ట్ర రోల్ మ్యాపింగ్ చేపట్టాలని వారం రోజుల్లో ఈ ప్రక్రియను 80 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. ఎస్ ఐ ఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ ద్వారా ఓటర్ల జాబితా లో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదును అత్యంత పారదర్శకంగా నిర్వహించను న్నారని ఆమె తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రారంభమైతే నేరుగా డిల్లీ నుంచి బృందం వచ్చి తనిఖీ చేస్తుందని, అప్పుడు ఏమైనా పొరపాటు ఉందని తేలితే తీవ్ర పరిణామాలు ఉంటాయని, అందుకే బి ఎల్ వో లు సమయం తీసుకుని ఇల్లిల్లు తిరిగి మ్యాపింగ్ చేయాలన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళ వారం సాయంత్రం జిల్లాలోని దామరగిద్ద, ధన్వాడ, మరికల్,మక్తల్, మాగనూరు, కృష్ణ,ఉట్కూర్, నర్వ, నారాయణ పేట మండలాల తహసీల్దార్లు, ఏఈఆర్ వోలతో ఎస్ ఐ ఆర్ పై జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలిసి కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ఈ ఆర్ వో లు, బి ఎల్ వో లు, సూపర్ వైజర్లు ఇప్పుడే క్షేత్రస్థాయిలో మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎక్కువ సమయం ఉండదని తెలిపారు. నోటిఫికేషన్ వచ్చాక ఒత్తిడి పడకుండా ఇప్పుడే ఎవరి పరిధిలో వారు పని చేసుకుంటే ఎస్ ఐ ఆర్ చేసే సమయంలో పని చాలా సులువు అవుతుందన్నారు. అయితే తహాసిల్దారులు విధిగా పర్యవేక్షణ చేయాలని, ప్రస్తుతం తహసిల్దార్ కార్యాలయాల్లోనే మ్యాపింగ్ పని కొనసాగుతోందని తర్వాత విస్తరించే అవకాశం ఉందన్నారు. బిఎల్ఓ లకు ఆదేశాలిచ్చి ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయించాలన్నారు. మ్యాపింగ్ సమయంలో పొరపాటు జరగకుండా ఓటరు నిజమేనని నిర్ధారించాల్సి ఉంటుందన్నారు. వలస వెళ్లిన ఓటర్ల వివరాలు కూడా సేకరించాలని, లేదంటే తీసే ఆస్కారం ఉందని, ఆ తర్వాత మళ్ళీ వాళ్లు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందనే విషయాన్ని మరచి పోవద్దు అని ఆమె తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియ లో సిద్ధి పేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాలలో 80 శాతం పూర్తి అయిందని, వారం రోజుల్లో మన జిల్లా కూడా 80 శాతం చేరుకోవాలని కలెక్టర్ తేల్చి చెప్పారు. ఈ సమీక్షలో ఆర్డిఓ రామచంద్రనాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారినిలు జయసుధ, రాణి దేవి, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఏటీఎం నగదు అపహరణ కేసు ఛేదించి -నిందితుడు అరెస్ట్, రూ.34.90 లక్షలు స్వాధీనం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటీఎం నగదు రవాణా వాహనం నుంచి నగదు అపహరించిన కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి, ఫిబ్రవరి 12వ తేదీన గోపనపల్లి తండా ప్రాంతంలో ఏటీఎంలకు నగదు సరఫరా చేస్తున్న వాహనం నుంచి రూ.56 లక్షలు అపహరించిన ఘటన జరిగింది. ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పీఎస్‌లో క్రైం నెంబర్ 278/2026గా బిఎన్ఎస్ సెక్షన్ 306 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, సిబ్బంది విచారణ ద్వారా నిందితుడు సికింద్రాబాద్ డైమండ్ పాయింట్ నివాసి బడిగెరే అజిత్ కుమార్ అలియాస్ శివ (34)గా గుర్తించారు. అతను సంగం సెక్యూరిటీ ఏజెన్సీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఏటీఎంలో నగదు నింపుతున్న సమయంలో సహచరులు బయట ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకుని వాహనాన్ని నగదుతో పాటు తీసుకెళ్లిన నిందితుడు, నల్లగండ్ల ప్రాంతంలో ట్రంక్ బాక్స్ తీసుకుని వాహనాన్ని వదిలి పరారయ్యాడు. అనంతరం లాడ్జ్‌లో నగదు పెట్టెను తెరిచి డబ్బుతో అనంతపూర్, బళ్లారి, బెంగళూరు, పుణే ప్రాంతాలకు వెళ్లి పోలీసులను తప్పించుకునే ప్రయత్నం చేశాడు. సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడి కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.34,90,000 నగదు స్వాధీనం చేసుకుని సీజ్ పంచనామా నిర్వహించారు. మిగిలిన మొత్తాన్ని ఖర్చు చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. అతడిని రిమాండ్‌కు తరలించారు. డ్రైవర్ నియామకంలో నిర్లక్ష్యం వహించిన సంగం సెక్యూరిటీ ఏజెన్సీపై ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ రెగ్యులేషన్ చట్టం-2005 ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ కేసును డీసీపీ శేరిలింగంపల్లి జోన్ సీహెచ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో, అదనపు డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వం లో, గచ్చిబౌలి పోలీసులు, డిటెక్టివ్, క్రైమ్ బృందాలు సమన్వయంతో విజయ వంతంగా ఛేదించారు. సమాచారం అందించిన ఎస్‌వీఆర్ బస్ ట్రావెల్స్ డ్రైవర్ ఉమాకాంత్‌ను పోలీసులు అభినందించారు.

# రైతుబంధు ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరుమలకుంటలో బిఆర్ఎస్ పార్టీ నిరసన



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : మండలంలోని రైతులకు అందాల్సిన రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తిరుమలకుంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్నబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు రైతులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ రైతుబంధు పథకం ద్వారా ప్రతి ఎకరానికి ఏడాదికి 10 వేల రూపాయలను ఎన్నడూ ఆలస్యం చేయకుండా అందించేవారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఎకరానికి 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఆ మాట తప్పారని విమర్శించారు. ఇప్పటివరకు నాలుగు దఫాలుగా నిధులు అందాల్సి ఉండగా, కేవలం ఒక్క దఫా మాత్రమే ఇచ్చి మిగిలిన మూడు దఫాలను ఎగ్గొట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు పెట్టుబడి కోసం రైతులు ఎదురుచూస్తున్న తరుణంలో ఇలా కాలయాపన చేయడం వల్ల అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కల్యాణలక్ష్మి, తులం బంగారం వంటి పథకాల్లోనూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తనాయకులు. బిఆర్ఎస్ నాయకులు కొనకళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మళ్లీ వడ్డీ వ్యాపారుల కబంధహస్తాల్లోకి నెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ఎలాంటి హామీ ఇవ్వకుండానే 2018లో రైతుబంధు పథకాన్ని తెచ్చి, కోటి 44 లక్షల మంది రైతులకు వెన్నుదన్నుగా నిలిచారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు ఉన్నా, ఆర్థిక ఇబ్బందులున్నా జూన్ మొదటి వారం మరియు సంక్రాంతి లోపు నిధులు ఖచ్చితంగా జమయ్యేవని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల పేరుతో కాలయాపన చేస్తూ, కేబినెట్ సమావేశాల్లో కూడా రైతు భరోసాపై చర్చించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఇవ్వాల్సిన 15 వేల రూపాయల సాగు సాయాన్ని విడుదల చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరి సత్యనారాయణ, జుజ్జూరి కొమరయ్య, పానుగంటి లక్షణరావు, సున్నం రామ లక్ష్మయ్య, నారం నాగలక్ష్మి, భూబత్తుల చెన్నారావు, పానుగంటి వీరభద్రం, కోర్స చెన్నారావు, మడకం ముత్యాలరావు, వెంకన్నబాబు కోర్సా వినోద్, సమాధానం, జగనద్దాం , పానుగంటి చెన్నకేశవులు, చిందిరాల శ్రీకాంత్, పానుగంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని మార్చాలంటే ముందుగా యువత ఆలోచన మారాలి---మేయర్:




ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం :భారత ప్రభుత్వ యువ వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మేరా యువ భారత్ ఖమ్మం నిర్వహిస్తున్న "ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం" ఈరోజు ఖమ్మంలోని హోటల్ సూర్య తేజ ప్రైమ్ లో ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి నగర మేయర్ పునుకొల్లు నీరజ గారు ముఖ్య అతిథిగా హాజరై యువతను ఉద్దేశించి ప్రసంగించారు. యువతే దేశ భవిష్యత్తు అని, లక్ష్యసాధనలో క్రమశిక్షణ మరియు పట్టుదల అవసరమని ఆమె పేర్కొన్నారు. అభివృద్ధి లో ఖమ్మంపాత్ర ఖమ్మం లో చుడదగినవి పర్యాటక ప్రాంతాలు ఖిల్లా, స్తంభాద్రి లక్ష్మీ నృసింహస్వామి (గుట్ట ) గుడి నెలకొండపల్లిలో ఉన్న బౌద్ధ స్తూపం ఇవన్నీ చూడదగ్గ ప్రదేశాలు తప్పకుండా వీక్షించాలని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ పాల్గొని యువతకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. సమాజాభివృద్ధిలో యువత చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.ముఖ్య అతిథుల చేతుల మీదుగా యువతకు ఆట కిట్లను మరియు యూనిఫామ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా నుండి వచ్చిన యువతతో డాక్టర్ చౌదరి, అన్వేష్, డిప్యూటీ డైరెక్టర్, మేర భారత్ కేంద్రం, భారత ప్రభుత్వం. పాటు స్థానిక యువజనులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499